కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం 20 ఆగస్టు 2024
సంపుటి: 14, సంచిక: 137, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## బాబుకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు



**అమరావతి ఆగస్ట్ 19(నిఘా న్యూస్)** రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా రాఖీ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగు రాష్ట్రాలలో కూడా పలువురు మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి స్వీట్‌లు తినిపించారు. పలు వురు సీనీ, రాజకీయ ప్రముఖులు కూడా కుటుంబాలతో ..మిగతా 2లో



2

## ఈనెల 23న... ఉక్రెయిన్ వెళ్లనున్న మోడీ

## లక్షా 20 వేల రైతులకు...
# జమకాని రుణమాఫీ

### రేషన్ కార్డులు లేక రుణమాఫీ జరగలేదు

*లక్షా 20 వేల మంది రైతులు ఆధార్ నంబర్లు తప్పుగా ఇచ్చారు. లక్షా 61 వేల రైతుల ఆధార్ కార్డుల్లో, అకౌంట్స్‌లో పేర్లు తప్పులు ఉన్నాయి. 14 లక్షల 83 వేల మందికి రేషన్ కార్డుల్లో తప్పులు. 8 లక్షల అకౌంట్స్ రెండు లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్నారు. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు పై అమౌంట్ కడితే వెంటనే రుణమాఫీ అవుతుంది.*



- అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుంది
- నూటికి నూరు శాతం రుణమాఫీ చేసి తీరుతాం
- వారందరికీ త్వరలోనే రుణమాఫీ అమలు
- మాఫీపై విపక్షాల విమర్శలు అత్యంత దారుణం
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ ఆగస్ట్ 19 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో జరిగిన రుణమాఫీ దేశంలో ఇంతవరకు ఎప్పుడూ జరగలేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రైతులను రుణవిముక్తులను చేయాలని తాము సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదని, వారికి కూడా నూటికి నూరు శాతం రుణమాఫీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నామని మండిపడ్డారు. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 తర్వాత భాజపా ఎప్పుడూ రుణమాఫీ గురించి మాట్లాడలేదన్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న ఆ పార్టీ రైతుల కోసం ఎలాంటి మంచి పనులు చేయలేదని విమర్శించారు. 1.20 లక్షల రైతు ఖాతాలకు ఆధార్ నంబర్లు సరిగా లేవు. అందుకే వారికి రుణమాఫీ జరగలేదు. వాటిని సవరించడానికి ప్రక్రియ ..మిగతా 2లో




## సంపద సృష్టిస్తున్న పారిశ్రామికవేత్తలు

### శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు అవకాశం

**4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు.. 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు**

**బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో చంద్రబాబు భేటీ**

**చిత్తూరు ఆగస్ట్ 19 (నిఘా న్యూస్)** శ్రీసిటీలో 220 కంపెనీల ఏర్పాటుకు ఇక్కడ అవకాశం ఉందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 30 కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, ఎఫ్ఎంసీజీ పరిశ్రమలు వచ్చాయి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయి. 4.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, 4 బిలియన్ డాలర్ల ఎగుమతులు సాధించడం చాలా గొప్ప విషయం అని చంద్రబాబు తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఉపాధి, సంపద సృష్టిస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్‌లో పలు కంపెనీల సీఈవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుందని, ఈ సంపద సంక్షేమానికి దోహదం చేస్తుందని చెప్పారు. 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలయ్యాయి. పెట్టుబడులు రాబట్టేందుకు పలు దేశాల్లో పర్యటించాను. భారత్‌ను ఐటీ. ప్రపంచ పటంలో నిలుపుతుందని ఆనాడే చెప్పాను. గతంలో పీపీపీ విధానంలో హైటెక్ సిటీ చేపట్టాను. ప్రపంచంలో ..మిగతా 2లో

## అక్టోబర్ 4 నుంచి... తిరుమల బ్రహ్మోత్సవాలు



నాలుగవ తేదీ సాయంత్రం ధ్వజారోహణం తొమ్మిది రోజుల పాటు నేత్రపర్వంగా ఉత్సవాలు 2

## ఫ్యూచర్ సిటీలో స్పోర్ట్స్ యూనివర్సిటీ

### శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలను గుర్తించాలి

**క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహక శిక్షణ ఇవ్వాలి**

**యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీపై సీఎం సమీక్ష**

**హైదరాబాద్ ఆగస్ట్ 19(నిఘా న్యూస్)** దేశ క్రీడారంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షిం చారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశిం చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ..మిగతా 2లో



## కలుషిత ఆహారంతో...
# నలుగురు విద్యార్థుల మృతి

### వివిధ ఆస్పత్రుల్లో మరో 17మందికి చికిత్స

**విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు**



**అనకాపల్లి ఆగస్ట్ 19(నిఘా న్యూస్)** కలుషితా హారం తిని అస్వస్థతకు గురైన విద్యార్థుల్లో నలుగురు మృతి చెందారు. రెండు రోజుల క్రితం అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాస పట్టణంలోని అనాథాశ్రమంలో సమోసా తిని 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో సోమవారం నలుగురు మృతి చెందారు. మృతి చెందిన విద్యార్థులను జాషువా, భవాని, శ్రద్ధ, నిత్యగా గుర్తించారు. మిగతా 23 మందికి నర్సీపట్నం, అనకాపల్లి ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఏడుగురు, అనకాపల్లి ఏరియా ఆసుపత్రిలో 17 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. ఘటనపై డీఈవో అప్పారావు విచారణ ..మిగతా 2లో





## ఆడబిడ్డలను...
# స్వేచ్ఛగా తిరగనిద్దాం

### రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు

**సిఎం రేవంత్‌కు రాఖీ కట్టిన సీతక్క తదితరులు**

**కెటిఆర్‌కు రాఖీ కట్టిన బిఆర్ఎస్ మహిళా నేతలు**

**చెల్లెలు కవితతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న కెటిఆర్**


**మహిళలకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే హరీష్ రావు**

**హైదరాబాద్ ఆగస్ట్ 19(నిఘా న్యూస్)** రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు ఘనంగా కొనసాగాయి. జూబ్లీహిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కతో పాటు పలువురు రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సీతక్కతో పాటు ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ చైర్మన్లు బంద్రు శోభారాణి, నెరేళ్ల శారద, కాల్వ సుజాత, ..మిగతా 2లో

## రాజ్యసభ అభ్యర్థిగా...
# సింఘ్వీ నామినేషన్

**కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్.. మంత్రులు**

**తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప ఎన్నికలు**



**హైదరాబాద్ ఆగస్ట్ 19(నిఘా న్యూస్)** కాంగ్రెస్ తరపున రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాజ్యసభలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్, ..మిగతా 2లో

## కొన ఊపిరితో ఉండగా...
# వైద్యురాలిపై అత్యాచారం

గొంతు నులమడంతో విరిగిన ఎముకలు తీవ్రంగా ప్రతిఘటించి ఓడిపోయిన యువతి పోస్ట్ మార్టమ్ నివేదికలో పలు కీలక విషయాలు




2

# సిద్ద రామయ్యకు ఉపశమనం

ముడా కుంభకోణంలో సీఎంను ప్రాసిక్యూషన్ చేసేందుకు గవర్నర్ అనుమతి ఆగస్టు 29 వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం



2

## ఐదు వేల కోట్లతో...
# 120 గురుకుల భవనాలు

స్థలాల ఎంపిక డిజైన్లు పూర్తి చేయాలి అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి



2

# లక్షా 20 వేల రైతులకు జమకాని రుణమాఫీ

మొదటి పేజీ తరువాయి...

మొదలు పెట్టాం. ప్రతి మండలంలో మండల వ్యవసాయాధికారులకు బాధ్యతలు అప్పగించాం. వారు రుణమాఫీ కానీ రైతుల వివరాలను తీసుకొని పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తే రుణమాఫీ చేస్తాం. కొన్ని ఖాతాల్లో వివరాలు సరిగా లేకపోవడం, రేషన్‌కార్డులు లేక పోవడం వల్ల రుణమాఫీ జరగలేదు. మండల వ్యవసాయాధికారులు ఈ సమస్యలను పరిష్కరిస్తారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు కచ్చితంగా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుంది. ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని మంత్రి తెలిపారు. డిసెంబర్‌లో రుణమాఫీ చేస్తామని చెప్పి జూలైలోనే రుణమాఫీ మొదలు పెట్టామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడిరచారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారికి త్వరలో రుణమాఫీ చేస్తామన్నారు. లక్షా 20 వేల మంది రైతులు ఆధార్ నంబర్లు తప్పుగా ఇచ్చారని.. లక్షా 61 వేల రైతుల ఆధార్ కార్డుల్లో, అకౌంట్స్‌లో పేర్లు తప్పులు ఉన్నాయన్నారు. 4 లక్షల 83 వేల మందికి రేషన్ కార్డుల్లో తప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. 8 లక్షల అకౌంట్స్ రెండు లక్షల కంటే ఎక్కువ రుణం తీసుకున్నారని.. 2 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు పై అమౌంట్ కడితే వెంటనే రుణమాఫీ అవుతుందన్నారు.

నాడు బీఆర్‌ఎస్ రుణమాఫీ టోటల్ ఫెయిల్యూర్ అని.. నాడు కేసీఆర్ చేసిన రుణమాఫీ రైతుల బ్యాంకు వడ్డీలకే సరిపోయిందని మంత్రి




విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఒక తప్పుడు వాదనతో రైతుల్లో ఆందోళన కలుగజేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లుగా దేశంలో ఎక్కడా, ఎప్పుడు, ఏ రాష్ట్రం రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. పార్లమెంట్‌లో వ్యవసాయం గురించి అనేక అంశాలపై మాట్లాడానని. బీజేపీ రైతు రుణమాఫీ గురించి ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని రైతుల మేలు కోసం ఒక్క స్టెప్ కూడా బీజేపీ తీసుకోలేదని మండిపడ్డారు. మన్మోహన్ సింగ్ సర్కారు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేసిందన్నారు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. పంద్రాగస్టు నాటికి రుణమాఫీ చేశామని.. మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేస్తామన్నారు. పంట నష్టం జరిగితే రైతులకు బీఆర్‌ఎస్ ఒక్క పైసా ఇవ్వలేదని.. నాడు అనేక ఆందోళనలు చేశామని మంత్రి తెలిపారు. ఈ పంట నుంచి సన్నాలకు 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. రైతులకు పంట నష్టపరిహారం తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇస్తున్నామని వెల్లడిరచారు. బీఆర్‌ఎస్ రైతులను మోసం చేసిందని. రైతుల జీవితాలను నాశనం చేసిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు తీసుకున్న రుణం వడ్డీ మొత్తం మేము మాఫీ చేశామన్నారు. గతంలో ప్రజల ఆస్తి ఓఆర్‌ఆర్‌ను అమ్మి రుణమాఫీ చేశారని మంత్రి పేర్కొన్నారు. 2018లో రైతు రుణమాఫీలో అనేక ఫిర్యాదులు వస్తే వాటి పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన వెల్లడిరచారు. రైతులను మోసం చేయడం బీఆర్‌ఎస్‌కు అలవాటు అని.. అధికారంలో ఉన్నా లేకపోయినా బీఆర్‌ఎస్‌కు ఇది అలవాటేనంటూ ధ్వజమెత్తారు. రెండు లక్షల కంటే ఎక్కువగా రుణం ఉన్న వారు వెంటనే పైన డబ్బులు బ్యాంకులకు చెల్లిస్తే రుణమాఫీ అవుతుందన్నారు. మోసపూరిత బీఆర్‌ఎస్ నేతల మాటలు నమ్మవద్దంటూ వ్యాఖ్యానించారు. రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. రుణమాఫీ విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందన్నారు. ఈ సారి నుంచి సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.



## ఈనెల 23న... ఉక్రెయిన్ వెళ్లనున్న మోడీ

న్యూఢిల్లీ ఆగస్ట్ 19(నిఘా న్యూస్) రష్యా దండయాత్రతో గత రెండేళ్లకు పైగా యుద్ధ భూమిలో నలిగిపోతున్న ఉక్రెయిన్‌లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. ఆగస్టు 23న ఆయన కీవ్‌ను సందర్శిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడిరచింది. ఇది ఎంతో ప్రాధాన్యత కలిగిన పర్యటన అని తెలిపింది. ఉక్రెయిన్‌లో వివాదం పరిష్కరించేందుకు భారత్ ఎల్లప్పుడూ దౌత్యం, చర్చలను సమర్థిస్తుందని స్పష్టం చేసింది. ఆగస్టు 23న ప్రధాని మోదీ ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ కానున్నారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం అంశంపైనా ఇరువురు నేతలు చర్చించనున్నారు. ఉక్రెయిన్ కంటే ముందు ప్రధాని పోలండ్‌లో పర్యటించ నున్నారు. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య తర్వాత ప్రధాని మోదీ కీవ్ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఇటీవల ఇటలీ వేదికగా జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా మోదీ, జెలెన్‌స్కీ భేటీ అయిన విషయం తెలిసిందే. భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి అభినందించారు. తీరిక చేసుకొని ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోదీని కోరగా తాజాగా మోదీ కీవ్ పర్యటనకు వెళ్లనుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఐదు వేల కోట్లతో... 120 గురుకుల భవనాలు

హైదరాబాద్ ఆగస్ట్19(నిఘా న్యూస్) తెలంగాణ వ్యాప్తంగా ఈ ఏడాది రూ.5వేల కోట్లతో 30 ప్రాంతాల్లో 120 గురుకుల పాఠశాల భవనాలు నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సవిరీకృత గురుకుల సముదాయాల కోసం నియోజకవర్గాల్లో స్థలాలు, డిజైన్ల ఎంపిక వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సవిరీక్ష నిర్వహించారు. గురుకులాల ఏర్పాటుకు గ్రావిరీణ ప్రాంతాల్లో 15 నుంచి 25 ఎకరాలు, పట్టణాల్లో 10 నుంచి 15 ఎకరాల భూమి సేకరించాలన్నారు. గురుకులాల్లో అవసరమైన సదుపాయాలపై ఈ నెల 29లోగా నివేదిక సమర్పించాలని విద్యాశాఖను ఆదేశించారు. ఈ సవిరీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ వినతిపై డిప్యూటీ సీఎం భట్టి సానుకూలంగా స్పందిం చారు. పెండిరగులో స్కాలర్‌షిప్ బకాయిల జాబితా ఇవ్వాలని అధికారులకు తెలిపారు. నిర్ణీత గడువులోగా ఓవర్సీస్ స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారులదేనని చెప్పారు.

## రాజ్యసభ అభ్యర్థిగా... సింఘ్వీ నామినేషన్

మొదటి పేజీ తరువాయి...

వివేక్ ఠాకూర్, రాజేభోస్లే, బిప్లబ్ కుమార్ దేబ్(భాజపా), విరీసా భారతి(ఆర్జేడీ), దీపేంద్రసింగ్ హుడా, కె.సి.వేణుగోపాల్(కాంగ్రెస్) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారంతా రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ నుంచి భారాస రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు సైతం కాంగ్రెస్‌లో చేరి పదవికి రాజీనామా చేశారు. దాంతో ఈ 12 ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. సుదీర్ఘకాలంగా ఆయన పార్టీకి సేవలందిస్తున్నారు. 2001 నుంచి కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. రెండు దఫాలు(2006, 2018)గా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్ నుంచి పోటీచేసి భాజపా చేతిలో ఓడిపోయారు. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యత్వం కోసం స్థానిక నాయకులు కొందరు ప్రయత్నించినా జాతీయ రాజకీయాల్లో సింఘ్వీ సేవలు కాంగ్రెస్‌కు కీలకమైనందున ఆయన్నే అభ్యర్థిగా ఖరారు చేసినట్లు పార్టీ నేతలు వివరించారు. తెలంగాణలో కే కేశవరావు తమ పదవులకు, పార్టీలకు రాజీనామాలు చేశారు. దాంతో దేశవ్యాప్తంగా మొత్తం 12 రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఖాళీ స్థానాలకు సెప్టెంబర్ 3న ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు ఈ నెల 21 వరకు గడువు ఇచ్చారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అభిషేక్ మనుసింఘ్వీని రంగంలోకి దించారు. దాంతో ఇవాళ ఆయన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు ముందు ఆయన అసెంబ్లీకి వెళ్లారు. అక్కడ తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సింఘ్వీకి స్వాగతం పలికారు. ఆయన మెడలో పూలమాల వేసి, కాంగ్రెస్ కండువా కప్పి సత్కరించారు.

## కలుషిత ఆహారంతో... నలుగురు విద్యార్థుల మృతి

మొదటి పేజీ తరువాయి...

చేపట్టారు. అనకాపల్లిలోని అనాథాశ్రమంలో చుట్టపక్కల ఉన్న చిన్నారులు చదువు కుంటుంటారు. ఈ క్రమంలో ఆదివారం కలుషిత ఆహారం తిని నలుగురు మృత్యువాత పడగా, దాదాపు 27 మంది అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం మధ్యాహ్నం ఆహారంతో పాటు సమోసాలను చిన్నారులు తిన్నారు. ఆ వెంటనే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విద్యార్థులు వాంతులు చేసుకోవడంతో వెంటనే ఆశ్రమ నిర్వాహకుడు వాళ్లను ఇంటికి పంపించి వేశారు. ఇంటికి వెళ్లిన వెంటనే నలుగురు చిన్నారుల పరిస్థితి విషమంగా మారింది. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ వారు మృతిచెందారు. మిగిలిన విద్యార్థులు నర్సీపట్నం, అనకాపల్లి ఆస్పత్రులలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అస్వస్థతకు గురైన ఇతర విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, ఘటనకు గల కారణాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఈ ఘటన తనను కలచి వేసిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్లతో మాట్లాడినట్లు వెల్లడిరచారు. అనకాపల్లి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న 17 మంది విద్యార్థులకు సరైన వైద్యం అందిచాలని అధికారులను ఆదేశించానన్నారు. కైలాసపట్నం ఫుడ్ పాయిజన్ కేసుపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విద్యార్థుల మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆమె, అనకాపల్లి జిల్లా కలెక్టర్, కేజీహెచ్, నర్సీపట్నం ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అధికారులను అప్రమత్తం చేసిన హోం మంత్రి వంగలపూడి అనిత. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిప్యూటీ డిఈఓ పెన్నాడ అప్పారావు, ఎంఈఓ పి. రామారావుసహా పోలీసులు అధికారులు ఈ దుర్ఘటపై దర్యాప్తు ప్రారంభించారు.

## ఫ్యూచర్ సిటీలో స్పోర్ట్స్ యూనివర్సిటీ

మొదటి పేజీ తరువాయి...

ఉండాలని, అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు. మన దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి, క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో%-%ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చి దిద్దాలని, అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు ఖచ్చితంగా ఉండాల్సిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని క్రీడా విభాగాలు, ప్రభుత్వ ఆధ్వర్యంలోని క్రీడా పాఠశాలలు, అకాడమీలు, క్రీడా శిక్షణ సంస్థలు అన్నింటిని స్పోర్ట్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీలో మన దేశ క్రీడాకారులు ఒలింపిక్స్‌లో రాణించే షూటింగ్, రెజ్లింగ్, బాక్సింగ్, అర్చరీ, జావెలిన్ త్రో, హాకీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాత శిక్షణ ద్వారా పతకాలు సాధించే అవకాశాలు ఉన్న క్రీడల్లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. యూనివర్సిటీలో ఆయా క్రీడల్లో శిక్షణకు అవసరమైన వసతులు, ఆహారంతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. చిన్నతనంలోనే విద్యార్థుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలు, వారికి ఏ క్రీడలపై మక్కువ ఉందో ఉపాధ్యాయులు గుర్తించాలని ముఖ్యమంత్రి సూచించారు. అటువంటి విద్యార్థులందరికీ ఆయా క్రీడల్లో శిక్షణ ఇచ్చేలా ప్రతి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఒక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ పాఠశాలల్లో విద్యా బోధనతో ఉంటుందని అయితే క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని, విద్యార్థులకు అక్కడ వారికి నచ్చిన క్రీడల్లో శిక్షణ ఇచ్చి, ప్రతిభ ఆధారంగా వారికి స్పోర్ట్స్ యూనివర్సిటీలో వసతి కల్పించి మరింత పదును తేలేలా శిక్షణ ఇప్పించాలన్నారు. హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా ఉండాలని, అందుకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇటీవల ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన దేశాలు, క్రీడాకారుల వివరాలను సేకరించి, ఆయా క్రీడాకారులు పతకాల సాధనకు శ్రమించిన తీరు, ఆయా దేశాలు వారిని ప్రోత్సహించిన తీరు, వారికి ఇచ్చిన శిక్షణ, ప్రోత్సాహం తదితరాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు పెట్టామని, స్పోర్ట్స్ యూనివర్సిటీ యంగ్ ఇండియా పేరు ఖరారు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు యంగ్ ఇండియా పేరు పెడతామని ముఖ్యమంత్రి వెల్లడిరచారు. తెలంగాణ యంగ్ ఇండియాకు బ్రాండ్‌గా మారాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యాల్లో తెలంగాణ ఒక శక్తిమంతమైన రాష్ట్రంగా గుర్తింపు పొందడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.




## సంపద సృష్టిస్తున్న పారిశ్రామికవేత్తలు

మొదటి పేజీ తరువాయి...

ఏ దేశానికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారు. ప్రపంచంలో ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారతీయుడు ఉంటారు. ఇందులోని ప్రతి నలుగురిలో ఒక ఏపీ వ్యక్తి ఉంటారు. శ్రీసిటీలో 8 వేల ఎకరాల్లో పారిశ్రామిక జోన్లు ఏర్పాటయ్యాయి. సెజ్, డొమెస్టిక్ జోన్, ఫ్రీట్రేడ్ జోన్‌లు వచ్చాయి. చెన్నై, కృష్ణపట్నం, తిరుపతి ప్రాంతాలకు శ్రీసిటీ దగ్గరగా ఉందని చంద్రబాబు అన్నారు. శ్రీసిటీని అత్యుత్తమ ఎకనమిక్ జోన్‌గా తయారు చేయాలనేది తన ఆలోచనని చెప్పారు. ‘ శ్రీసిటీ ఐజీబీసీ గోల్డెన్ రేటింగ్ గుర్తింపు వచ్చేలా కృషి చేస్తున్నాం. పచ్చదనం కోసం వందశాతం వర్షం నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటాం. శ్రీసిటీకి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. అత్యంత అనుకూల నివాసయోగ్య ప్రాంతంగా మారుస్తాం. సహజంగా చల్లని వాతారవణం కల్పనకు చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు ఉత్పత్తి, లాజిస్టిక్ ధరలు తగ్గించు కోవాలి. ఆ దిశగా ప్రభుత్వం కూడా చర్యలు చేపడుతుంది. కొత్త రాజధాని అమరావతి నిర్మాణం చేపడుతున్నాం. రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాలు ఇచ్చారు. ప్రస్తుతం ఇంటింటికీ నీరు, విద్యుత్, ఫైబర్ నెట్ అందిస్తున్నాం. గ్యాస్ మాత్రమే కాకుండా ఏసీ కూడా పైప్‌లైన్ల ద్వారా తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం. పరిశ్రమలు వినూత్న ఆలోచనలతో ముందుకు రావాలని కోరుతున్నా. 2029 నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. విజన్ 2047 ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. 2047 నాటికి ఒకటి లేదా రెండు స్థానాల్లో భారత్ నిలుస్తుందని చంద్రబాబు అన్నారు.

## ఆడబిడ్డలను... స్వేచ్ఛగా తిరగనిద్దాం

మొదటి పేజీ తరువాయి...

తదితరులు రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. తనకు రాఖీలు కట్టిన మహిళా నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె విరీడియాతో మాట్లాడుతూ రాఖీ పండగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మాయిలను గౌరవించుకోవాల్సిన అవసరాన్ని రాఖీ పండుగ చాటి చెబుతుందన్నారు. మహిళా భద్రతకు పాటుపడదామని రాఖీ పండుగ సందర్భంగా అందరూ ప్రతినభూనాలన్నారు. మహిళలను గౌరవించు కోవడం మన సంస్కృతి అని అన్నారు. ప్రతి అడపడుచు, అన్నదమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండగ రాఖీ పండగ అని అన్నారు. సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని తెలిపారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పులు వల్ల మహిళల పట్ల అనేక రకాల హింస జరుగుతుందన్నారు. ప్రతి సోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో అలాగే ప్రతి ఒక్కరూ తమ అక్క చెల్లమ్మల మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి బిడ్డగా చూస్తే అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగవన్నారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛగా తిరేగే అవకాశం ఇద్దాం ఎదగనిద్దాం అంటూ అందరికీ రాఖి పండగ శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకు కూడా రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపానని చాలా సంతోషంగా ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో రాఖీ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మహిళా నేతలు రాఖీ కట్టారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ విప్ గొంగిడి సునీత, ఇతర నేతలు కేటీఆర్‌కు రాఖీ కట్టి హారతిపట్టారు. మాజీ మంత్రి సత్యవతి, అక్షింతలు వేసి కేటీఆర్‌ను ఆశీర్వదించారు. రాఖీ పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. సాధారణ ప్రజలతోపాటు సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కూడా రాఖీ వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైల్లో ఉన్న తన సోదరి కల్వకుంట్ల కవితను ఉద్దేశించి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆవేదనతో కూడిన పోస్ట్ చేశారు. తన సోదరి కవిత ఈ రోజు తనకు రాఖీ కట్టలేకపోవచ్చునని, కానీ ఆమెకు ఏ కష్టమొచ్చినా తాను ఎళ్లవేలలా అండగా ఉంటానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రోజు నువ్వు రాఖీ కట్టలేక పోవచ్చు. కానీ నీకు కష్టమొచ్చినా నేను అండగా ఉంటా’ అని ఆయన పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు లవ్ సింబల్‌ను జతచేశారు. గతంలో సోదరి కవిత తనకు రాఖీ కట్టిన ఫొటోను షేర్ చేశారు. బీఆర్‌ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. పార్టీ మహిళా నేతలు హరీశ్‌రావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అన్నా చెల్లెలి బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని చెప్పారు. పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల శ్రేయస్సు, భద్రత కోసం కృషి చేస్తా నన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కొన ఊపిరితో ఉండగా... వైద్యురాలిపై అత్యాచారం

కోల్‌కతా ఆగస్ట్ 19(నిఘా న్యూస్) జూనియర్ డాక్టర్ అభయపై కొన ఊపిరితో ఉన్నప్పుడే లైంగికదాడి జరిగినట్టు పోస్టుమార్టం నివేదికలో వైద్యులు తేల్చారు. గొంతునులమడంతో ఎములకు విరిగిపోయాయని తెలిపారు. ఒంటిపై మొత్తం 14 తీవ్రమైన గాయాలున్నట్లు వెల్లడిరచారు. గొంతు ఎముకలు విరిగిపోయాయని, అభయ శరీరంపై కొరికిన గాట్లు, గోళ్లతో గీచిన గాయాలు ఉన్నాయని నివేదికలో తెలిపారు. బలవంతంగా లైంగిక దాడి జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని, దీని కారణంగా ఆమె వ్యక్తిగత అవయవాల వద్ద లోతైన గాయం జరిగినట్లు ఆ నివేదికలో ఉంది. ఊపిరితిత్తుల్లో అధిక మొత్తం రక్తస్రావం జరిగినట్లు పోస్ట్‌మార్టంలో గుర్తించారు.ఆ సమయంలో ఆమె నిందితుడితో శక్తి మేరకు పోరాడి ఉంటుందని వైద్యులు పేర్కొన్నారు. నిందితుడు సంజయ్ రాయ్‌కి వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు అతడి శరీరంపై గోళ్లతో రక్కిన గుర్తులు కన్పించాయని సమాచారం మేరకు బాధితురాలి మృతదేహాన్ని పరిశీలించగా ఆమె గోళ్లలోని చర్మం, రక్త నమూనాలు నిందితుడి నమూనాలతో సరిపోలినట్లు తెలుస్తోంది. మరోవైపు, వైద్యురాలి మృతదేహాన్ని తొలిసారి చూసిన ఓ సాక్షి విరీడియాతో మాట్లాడారు. సెమినార్ హాల్‌లోని పోడియం దగ్గర ఆమె విగతజీవిగా కన్పించింది. ఒంటిపై కుర్తా చిందరవందరగా చిరిగి పోయింది. ట్రౌజర్స్ కన్పించలేదు. మెడ నుంచి మోకాలి వరకు నీలం రంగు బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆమె ల్యాప్‌టాప్, నోట్‌బుక్, సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్ పక్కనే ఉన్నాయని ఆ సాక్షి ఓ జాతీయ విరీడియాకు వివరించారు. సెమినార్ హాల్‌లో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చిన ఆమె ఒంటరిగా ఉందని గ్రహించి నిందితుడు ఈ దారుణానికి పాల్పడి ఉంటాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## అక్టోబర్ 4 నుంచి... తిరుమల బ్రహ్మోత్సవాలు

తిరుమల ఆగస్ట్ 19(నిఘా న్యూస్) లియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలలో అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. తొమ్మిది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఏడాది పొడువునా 450 ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఇందులో బ్రహ్మోత్సవాలకు ఎంతో విశిష్ఠత ఉన్నది. అక్టోబర్ 3న ఉత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు. బ్రహ్మోత్సవాలు జరిగే రోజుల్లో స్వామివారు ఉదయం, రాత్రి వేళల్లో ఒక్కో వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించనున్నారు. 4న సాయంత్రం 5.45 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమం జరుగుతంది. బ్రహ్మోత్సవాలకు ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ధ్వజస్తంభంపైకి గరుడ పతాకం ఎగురవేసి బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలకు ఆహ్వానం పలుకుతారు. ఈ సందర్భంగా రుత్వికులు వేద మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభం చుట్టూచుడతారు. ఇక రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు పెద్దశేష వాహన సేవపై తిరుమాడ వీధుల్లో విహరిస్తారు. రెండోరోజైన 5న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం, రాత్రి 7 గంటల నుంచి 9 వరకు హంస జరుగుతుంది. 6న ఉదయం సింహ వాహనసేవ, రాత్రి ముత్యపు పందిరి, నాలుగో రోజున ఉదయం కల్పవృక్షం వాహనం, రాత్రి సర్వభూపాల వాహన సేవపై శ్రీవారి భక్తులను అనుగ్రహిస్తారు. ఐదోరోజున ఉదయం మోహినీ అవతారం, సాయంత్రం 6.30 గంటల నుంచి 11.30 గంటల వరకు శ్రీవారి గరుడ వాహనంపై భక్తకోటిని కటాక్షిస్తారు. ఉత్సవాల్లో ఆరో రోజున ఉదయం హనుమంత వాహనసేవ, సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు స్వర్ణ రథం, రాత్రి 7 నుంచి 9 వరకు గజ వాహన సేవ జరుగుతుంది. ఏడో రోజున ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహన సేవలను నిర్వహిస్తారు. ఎనిమిదో రోజున ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహన సేవ జరుగుతుంది. చివరి రోజైన తొమ్మిదో రోజున ఉదయం 6 నుంచి 9 గంటల వరకు చక్రస్నానం, రాత్రి 8.30 గంటల నుంచి 10.30 గంటల వరకు ధ్వజారోహణంతో ఉత్సవాలు ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండు, మూడు, నాలుగో రోజుల్లో మధ్యాహ్నం సమయంలో రంగనాయకుల మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామి ఉత్సవమూర్తులకు స్నపనం తిరుమంజనం నిర్వహించ నున్నారు. ఇక బ్రహ్మోత్సవాలకు తిరుమల తిరుపతి దేవస్థానం భారీ ఏర్పాట్లు చేస్తున్నది. ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ వాహనసేవకు లక్షల్లో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## సిద్ద రామయ్యకు ఉపశమనం

బెంగళూరు ఆగస్ట్ 19(నిఘా న్యూస్) కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని ట్రయిల్ కోర్టును కర్ణాటక హైకోర్టు ఆదేశించింది. ముడా కుంభకోణంలో సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఆ రాష్ట్ర గవర్నర్ తవర్‌చంద్ గెహ్లాత్ అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాలను నిలిపి వేయాలంటూ సీఎం సిద్దరామయ్య సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్ పై సింగిల్ బెంచ్ జడ్జి హేమంత్ చందన్‌గౌడ్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీఎం సిద్దరామయ్య తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలను వినిపించారు. ఆ క్రమంలో ఆగస్ట్ 29వ తేదీ వరకు సీఎం సిద్ద రామయ్యపై ఎలాంటి విచారణ జరప వద్దని న్యాయమూర్తికి వివరించారు. దీంతో న్యాయవాది సింఘ్వీ వాదనలతో సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన గౌడ్ ఏకీభవించారు. దీంతో ఆగస్ట్ 29వ తేదీ వరకు ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకో వద్దని ఆదేశించింది. మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) కుంభకోణంలో సీఎం సిద్దరామయ్య ప్రమేయం ఉందంటూ సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ, టీజే అబ్రహం తదితరులు ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్ చేసేందుకు ప్రత్యేక కోర్టుకు గవర్నర్ తావర్ చంద్ గెహ్లాత్ ఆగస్ట్ 17వ తేదీన అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలను వెంటనే రద్దు చేయాలంటూ సిఎం సిద్దరాయమ్య సోమవారం హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రిట్ పిటిషన్‌ను సోమవారం సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన్ గౌడ్ విచారించారు. సీఎం సిద్దరామయ్యను ఆగస్ట్ 29వ తేదీ వరకు ప్రాసిక్యూషన్ చేయకూడదంటూ సింగిల్ జడ్జి జస్టిస్ హేమంత్ చందన్ గౌడ్ ఆదేశించారు. దీంతో సీఎం సిద్దరామయ్యనకు తాత్కాలిక ఉపశమనం లభించినట్లు అయింది.



## బాబుకు రాఖీలు కట్టినబ్రహ్మకుమారీలు

మొదటి పేజీ తరువాయి...

కలిసి ఈ వేడుకలను జరుపుకున్నారు. కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ముఖ్య నేతల ఇళ్ల దగ్గర వారికి రాఖీలు కట్టేందుకు మహిళలు పోటీ పడ్డారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఇంటి వద్దకు కూడా ఆయనకు రాఖీలు కట్టేందుకు పలువురు మహిళలు వచ్చారు. దాంతో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం సందడిగా మారింది. పలువురు మహిళా నేతలు, బ్రహ్మకుమారీలు ఆయనకు రాఖీలు కట్టారు. చంద్రబాబుకు మహిళలు రాఖీలు కట్టి అభిమానం చాటుకున్నారు.

# కేటీఆర్ కు రాఖీ కట్టిన బన్నాల గీత



**చిలుకా నగర్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రాఖీ పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, చిల్కానగర్ డివిజన్ మహిళా నాయకురాలతో కలిసి పెద్ద ఎత్తున ప్రైవేట్ బస్సులో బిఆర్ఎస్ భవన్ కు తరలి వెళ్లి కేటీఆర్ కి రాఖీ కట్టి రాఖి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ బన్నాల గీత చిల్కానగర్ డివిజన్ మహిళలలు కేటీఆర్ కి రాఖీ కట్టిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా మహిళలను మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కాలం అధికారంలో ఉండదని మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా రైతులు పడుతున్న బాధల నుంచి కెసిఆర్ విముక్తి చేస్తారని, ముఖ్యంగా రైతులని మహిళలను క్షోబ పెట్టిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం ఎక్కడ నిలువలేదని వెల్లడించారు. కార్యక్రమంలో చిలుకా నగర్ డివిజన్ మహిళ నాయకురాలు సుభద్ర, ఆండాలు అనసూయ సత్యవతి లక్ష్మి, షైనాజ్, జయమ్మ, శారద, ఉమ విజయలక్ష్మి, కనకధార, అంజలి, హేమలత, రాహులమ్మ, కుమారి, రూప, రేణుక, విజయ, సెట్ ట్రాక్, బాలు యాదవ్, గణేష్ ముదిరాజ్, బంటి గౌడ్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బనగానపల్లె టు తాడిపత్రికి బస్సు సర్వీస్ ప్రారంభం



**కొలిమిగుండ్ల, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని నాయన పల్లె, పెట్టికోట, గోరుమానపల్లె, తుమ్మలపెంట గ్రామాల మీదుగా బనగానపల్లె నుండి తాడిపత్రి కి నూతనంగా బస్సు సర్వీసును ఆయా గ్రామాల టిడిపి నాయకులు మూలే హుస్సేన్ రెడ్డి, గొంగటి హుస్సేన్ రెడ్డి, నారాయణరెడ్డి, ఇంకా తదితర టిడిపి నాయకులు కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ అవకాశాన్ని నాలుగు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి నాయకులు అన్నారు. నాలుగు గ్రామాల ప్రజలు బస్సు ఏర్పాటు చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డికి తెలపగా ఈ విషయాన్ని ఆయన రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి తెలియజేయడంతో మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ డిపో మేనేజర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించి బస్సును ఏర్పాటు చేశారు. నూతనంగా బస్సు ఏర్పాటు చేయడంతో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**పెబ్బేరు, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** 185 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో సోమవారం పెబ్బేరు మండలం ఫోటో గ్రాఫీ యూనియన్ సభ్యులు కలిసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేశారు. సీనియర్ ఫోటో గ్రాపర్లు వెంకటన్న, నలవాల విజయ్ మాట్లాడుతూ ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారని కొనియాడారు. తోటి ఫోటో గ్రాఫర్ కుటుంబానికి చేయూత పెబ్బేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన తోటి ఫోటో గ్రాఫర్ మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తోటి ఫోటో గ్రాపర్ యూనియన్ సభ్యులందరు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాములు, వెంకట్రామరెడ్డి ఆంజనేయులు కృష్ణ, చంటి, మహేష్, సుధాకర్, ఖాజా, శ్రీను, విజయ్, తిరుపతి, శివ, బీచుపల్లి యాదవ్ శివరాజు తిరుపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లో వోల్టేజీని పరిష్కరించండి



**పామర్రు, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** మొవ్వ మండలంలోని జేజే నగర్ దళిత కాలనీ వాసులు సంవత్సర కాలంగాలో వోల్టేజ్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్య వల్ల ఇంట్లో లైట్లు, ఫ్యానులు, రిఫ్రిజిరేటర్లు సరిగా పని చేయక పోవడం వలన ఇబ్బంది పడుతున్నారు. ఈ లో వోల్టేజ్ వలన విద్యార్థులు రాత్రి సమయంలో లైట్లు సరిగా వెలగలేక పోవడం వలన చదువుకోడానికి, నిద్రపోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే బాలింతలు ఫ్యాన్లు సరిగా తిరగకపోవడం వల్ల నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. కావున జేజే నగర్ దళిత కాలనీ వాసులు ఈ సమస్య గురించి ఎన్నో అర్జీలు సమర్పించడం జరిగినది. కానీ ఈ సమస్యను ఎవరు పరిష్కరించడం లేదు. లో వోల్టేజ్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శీలం కోటయ్య, శీలం బాబురావు, శీలం రామయ్య, మొవ్వ రాంబాబు, జువ్వనపూడి నాగరాజు, సిపిఎం నాయకులు శీలం నారాయణరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాఖీ పండగ



**భైంసా, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** ఆధ్వర్యంలో రక్షాబంధన్ ను పురస్కరించుకొని పట్టణంలోని ప్రముఖులు, వైద్యులు, ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ లను కలిసి రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు పెండేపు కాశీనాథ్ మాట్లాడుతూ దేశ రక్షణ అందరి బాధ్యతని దేశ రక్షణకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని, పండుగలు భారతీయ సంస్కృతిలో భాగమని అందరూ సమిష్టిగా, సంతోషంగా, శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు తూమోల్ల దత్తాత్రి, మల్లేష్, వెంకటేష్, రాజేశ్వర్, గంగాధర్, నరేష్, శ్రీనివాస్, సుందర్ భయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కళల ద్వారనే జాతీయ సమైక్యత సాధ్యం



**హైదరాబాద్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** భారతీయ కళల వల్ల సాంస్కృతిక వికాసం, ధార్మిక జీవన, పరస్పర ప్రేమ జననిస్తాయని, అందుకు కళా సంస్థల ప్రోత్సాహం అభినందనీయమని అన్న శ్రీవల్లిశ్వర్. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'శ్రావణ సౌరభాలు' శీర్షికన హాస్య, సంగీత, నృత్య కార్యక్రమం ఆదివారం రవీంద్ర భారతి సమావేశ మందిరంలో జరిగింది. జి.వి.ఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుదిబండి వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి, హాజరైన వల్లిశ్వర్ కళాకారులను సత్కరించి ప్రసంగించారు.ు



రక్షాబంధన్ సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డికి సోమవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి రాఖీ కట్టారు. కార్యక్రమంలో గ్రేటర్ బి ఆర్ ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

*–నాచారం, ఆగస్టు 19 (నిఘా న్యూస్):*

## నూతన ఎస్ఐకి సన్మానం




**లోకేశ్వరం, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** ఎస్ఐగా నూతన బాధ్యతలు స్వీకరించిన అశోక్ ను సోమవారం బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కాలిని శాలువతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణకు మండల నాయకులు సహకరించాలని ఎస్ఐ కోరారు. ఈ కార్యక్రమంలో గిర్మాయి చిన్న దేవన్న కొత్తూర్ సంజు బొమ్మాయి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సహోదరత్వానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

### మాజీ మేయర్ వెంకట్ రెడ్డి



**పీర్జాదిగూడ, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రాఖీ పౌర్ణమి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ వెంకట్ రెడ్డికి కో ఆప్షన్ సభ్యులు నజియాజావీద్ ఖాన్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భమని తెలిపారు. దేశవ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహోదరత్వానికి ప్రతీక' అని పేర్కొన్నారు.



బోనాలను పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్ లోని పద్మావతి కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

*–ఉప్పల్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):*

## మాజీ ఎమ్మెల్యే కూనకు రాఖీ కట్టిన మహిళలు



**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 19 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాఖీ పౌర్ణమి సందర్భంగా పలువురు మహిళలు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ కు రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనుబంధాల వేడుకను ఆనందోత్సాహలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షిస్తూ మహిళలందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అక్కా చెల్లెళ్లందరికీ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని మహిళల రక్షణ సంక్షేమం సాధికారత విషయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీ పడరని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.

## గాయత్రి యజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**రామంతాపూర్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రామాంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ శ్రీ భక్త మార్కండేయ శివాలయం లో గాయత్రి యజ్ఞం, యజ్ఞోపవీతధారణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూజలో పాల్గోన్నారు. రాఖీ పండుగ సందర్భంగా మహిళ సోదరీమణులు ఎమ్మెల్యే కి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న ,సూరం శంకర్, ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మనీష్, ఆలే రమేష్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## డి ఎం హెచ్ వో కు మహిళా ఉద్యోగుల రాఖి




**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** వైద్య ఆరోగ్య శాఖ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. జిల్లా అధికారి డా.టి.రఘునాథస్వామి కి కార్యాలయ మహిళా అధికారులు, ఉద్యోగులు ఆయనకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రఘునాథస్వామి మాట్లాడుతూ తనపై అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ల బంధానికి ప్రతీక అని, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా లోని ఉద్యోగులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఉప్పల్ బాగాయత్ లో సోమ్ బాలరాజ్ ఆధ్వర్యంలో మల్లన్న కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు పరమేశ్వర్ రెడ్డి హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పార్వతీ పరమేశ్వరుల దర్శనం చేసుకు నివేద పండితులచే ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ సోమ్ జంగయ్య గౌరిగ బీరప్ప నక్క శివ నరేష్ తయాసీన్ బంటీ పాల్గొన్నారు.

*–ఉప్పల్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):*

## మేడ్చల్ కలెక్టరేట్ లో ప్రజావాణికి 29 దరఖాస్తులు



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణికి వివిధ విభాగాలకు సంబంధించి 29 ఫిర్యాదులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జె ఎల్ బి హరిప్రియకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.




సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సోమవారం బేగంపేట్ లోని గ్రీన్ పార్క్ హెూటల్లో ఉత్తమ ఫోటోగ్రాఫర్లకు సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫోటోగ్రాఫర్ కిషోర్ బాబును శాలువా కప్పి మొమెంటో అందించారు.

*-మల్కాజ్గిరి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):*

## ఆలయ నిర్మాణానికి విరాళం



**గోకవరం, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** గోకవరం మండలం గుమ్మల దొడ్డి బీసీ కాలనీలో శ్రీ సిద్ధి వినాయక ఆలయ నిర్మాణ నిమిత్తం టిడిపి యువ నాయకులు తూర్పుగోదావరి జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు డాక్టర్.పి.చిన్ని 10, 116రూపాయలు ఆలయ కమిటీ వారికి పి.చిన్ని చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సిద్ధి వినాయక ఆలయ కమిటీ నిర్మాణానికి దాతలు అందరూ ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్, గంగవరప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో మేడ్చల్ విద్యార్థి ప్రతిభ




**మేడ్చల్, ఆగస్ట్ 19 (నిఘా న్యూస్):** భువనగిరిలో జరిగినటువంటి జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో మేడ్చల్ పట్టణానికి చెందిన గోవిందు గుప్తా వయసు 11 సంవత్సరాలు అతి చిన్న వయసులో కుమ్మితే అండర్ 12 ఇయర్స్ విభాగంలో మొదటిసారి గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగిందని మాస్టర్ గడ్డం సాయికుమార్ తెలిపారు. ఈ కేటగిరీలో ఇప్పటివరకు ఎవరు కూడా గ్రాండ్ ఛాంపియన్షిప్ సాధించలేదని అలాంటిది యూనివర్సల్ 369 అకాడమీ స్టూడెంట్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా సంతోషకరమైన విషయం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభినందించడం జరిగిందని, చాలా కఠినమైనటువంటి శిక్షణ ఇచ్చి ఈ స్థాయికి తీసుకొచ్చినటు వంటి కరాటే మాస్టర్ సాయికుమార్ ని అభినందించడం జరిగింది. అలాగే వారి చేతుల మీదుగా రెండు వేల రూపాయలు నగదు కూడా ఇచ్చి గోవిందు గుప్తాని అభినందించడం జరిగిందని సాయికుమార్ తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

### నెరవేరిన దశాబ్దాల కల..

### హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు



**కోరుకొండ, ఆగస్టు 19 (నిఘా న్యూస్) :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పాతమునగాల నుండి కొత్త మునగాల వరకు చేపట్టబోయే సిమెంట్ రోడ్డు పనులకు గాను శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించిన రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి. అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని, టిడిపి ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలోనే సుఖ ప్రసవాలు

### డాక్టర్లను అభినందిస్తున్న ప్రజలు



**శంషాబాద్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలు ప్రసవాలు చేయించుకోవాలంటే వెనుకడుగు వేసే వారు. అయితే వైద్య శాఖలో వచ్చిన మార్పుల వలన, ప్రసూతి వైద్య నిపుణులు అంకితభావంతో విధులు నిర్వహిస్తుండడం మూలాన అధునాతనమైన వైద్యం తోడవడంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులపై గర్భిణీ స్త్రీలకు, ప్రజలకు నమ్మకం పెరిగింది. ఇదే క్రమంలో గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మలత ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ దుర్గ లత, ప్రసూతి వైద్య నిపుణులు సుచిత్ర, అంకిత భావంతో విధులు నిర్వహించడం వలన సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య స్థాయికి మించి పెరుగుతున్నాయని మండల ప్రజలు తెలుపుతున్నారు. శంషాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందేవి. అయితే కొన్ని నెలల క్రితం ఈ ఆస్పత్రి సామాజిక ఆరోగ్య కేంద్రం గారు రూపాంతరం చెందింది. కానీ ప్రజలకు వైద్య సేవలు అందించడానికి గాని, గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు చేయడానికి ప్రాథమిక స్థాయి వైద్య సౌకర్యాలే పరిమితమై ఉన్నాయి. ఇంకా 10 పడకలతో నే ఈ ఆసుపత్రి కొనసాగుతుంది. ఇది సామాజిక ఆరోగ్య కేంద్రంగ కాగిత పత్రాల వరకే పరిమితమైంది. వైద్య సౌకర్యాల స్థాయి పెంచడంలో జాప్యం జరుగుతున్నది. అయినా కానీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.పద్మలత, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దుర్గ లత, ప్రసూతి వైద్యనపుణులు సుచిత్ర ధైర్యంతో, గత జీవిత వైద్య అనుభవాన్ని జోడించి, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచుతున్నారు. దీంతో మండల ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మలత మాట్లాడుతూ గత మార్చి నెలలో 22 సాధారణ ప్రసవాలు, ఏప్రిల్ నెలలో 22 సాధారణ ప్రసవాలు, మే నెలలో 19 ప్రసవాలు, జూన్ నెలలో 27 ప్రసవాలు, జులై నెలలో 30 సాధారణ ప్రసవాలు, ఆగస్ట్ నెల 19వ తేదీ వరకు 16 ప్రసవాలు చేయడం జరిగిందని గణాంకాలతో సహా తెలిపారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలే జరుగుతాయని వివరించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరుగుతుండడంతో మండల పరిధిలోని గర్భిణి స్త్రీలు, ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అప్పుడే సామాజిక ఆరోగ్య కేంద్రంగా పురుడు పోసుకున్న ఆసుపత్రి వైద్య సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

# ధర్మారంలో ఘనంగా ఫోటోగ్రఫీ వేడుకలు



### ఐడి కార్డులు అందజేసిన అధ్యక్షులు ప్రభాకర్

**ధర్మపురి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ధర్మారం మండలం ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఫోటో వీడియో గ్రాఫర్స్ తో కలిసి మండల అధ్యక్షులు ఎదుల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అందరికీ ఐడెంటి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఏ.ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నో కళలని కనుమరుగవ్వ కుండా మధురమైన జ్ఞాపంగా మదిలో నిలిచిపోయే లాగా చేసేవారు ఒక్క ఫోటోగ్రాఫర్ మాత్రమే, తాను తీసిన ఫోటోలు కస్టమర్ కంటే ముందు తను మురిసిపోతు ఫోటోలు తీస్తు ఆనందిస్తాడు.ఒక ఫోటోగ్రాఫర్ ఎలాంటి పరిస్థితులో ఉన్నా ఎంచుకున్న వృత్తిని నమ్ముకుని తన భుజాలపై వేసుకొని ముందుకు తీసుకుపోయేవాడు ఫోటోగ్రాఫర్ అని కొనియాడారు.ఈ వృత్తిని ఎంచుకున్నందుకు గర్వాంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు రాపోలు ముకుంద రావు,కోశాధికారి బద్ద పూరి భూపతి, ప్రచార కార్యదర్శి నేరెళ్ల చిరంజీవి, సభ్యులు ఈగం శ్రీధర్,గొల్లశెట్టి కంటేశ్వర్, బిటి తిరుపతి, శ్యామ్, మారుపాక అజయ్, బెక్కం సంతోష్, గద్దె తిరుపతి, పూర్ణ, శ్రీనివాస్, సురేష్, మస్కాం రమేష్, గంధం తిరుపతి, నరేందర్, రాజ్ కుమార్, ప్రేమ్ కుమార్ ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు.

### డ్రై డే ఫ్రైడే అంటూ..

# సమస్యలు లేని ప్రాంతంలో పర్యటిస్తున్న అధికారులు

### పేరుకే మండల కేంద్రం అడు గడుగునా సమస్యలే



**లోకేశ్వరం, ఆగష్టు 19 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలో వర్షం పడితే చాలు నీరు నిల్వ ఉంటుందని, డ్రైనేజ్ సరిగ్గా లేక వర్షపు నీరు తమ వాకిళ్లలోకి ఇండ్ల లోకి నీరు వస్తుందని కాలనీవాసుడు రాజు ఆవేదన వ్యక్తం చేశాడు. డ్రై డే ఫ్రైడే అంటూ సమస్యలు లేని ప్రాంతంలో తిరిగారని సమస్య వున్న దగ్గర ఒక్కసారి కూడా వచ్చి సమస్య పరిష్కరించే విధంగా చూడలేదని అన్నారు. సమస్యలు ఉన్న చోటుకు వెళ్లకుండా సమస్యలు లేని చోటుకు వెళ్లి ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప సమస్యలపై దృష్టి లేదు అన్నారు,సమస్యలు ఉన్న కాలనీకి వెళ్లి సమస్యను పరిష్కరించడం లేదని ఇకనైనా అధికారులు ఒకసారి మా కాలనీ వైపు చూడాలని అన్నారు, నీరు నిల్వ ఉండడం వల్ల రోగాలబారిన పడుతున్నామని బారించలేనంత దుర్వాసన వస్తుందన్నారు. ఈ విషయమై అధికారులకు గత రెండు సంవత్సరాలుగా విన్నవించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి తమ కాలనీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# హత్యాచార నిందితులను ఎన్కౌంటర్ చేయాలి



**పలమనేరు, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** కోల్ కత్తా పట్టణంలో జూనియర్ డాక్టర్ పై అఘాయిత్యానికి పాల్పడిన అంతకులను ఎన్కౌంటర్ చేయాలని జాతీయ మానవ హక్కులు అవినీతి నిర్మూలన సంస్థ, మరియు బహుజన రైతు కూలీల సమైక్య అధ్యక్షులు శివాడి గోవిందు ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందులో భాగంగా సోమవారం కార్యదర్శి మణి అధ్యక్షతన ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు డి.సుబ్రహ్మణ్యం, శివన్న మాట్లాడుతూ కలకత్తా ఆర్జీ కార్ ప్రభుత్వ వైద్యశాలలో జూనియర్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో నరరూప రాక్షసులు మూకుమ్మడిగా దాడి చేసి అత్యాచారం హత్య చేయడం దుర్మార్గమన్నారు. అటువంటి మానవ మృగాలను బెంగాల్ ప్రభుత్వం రక్షించడానికి ఆనవాళ్లు లేకుండా చేయడానికి ప్రయత్నిస్తుండడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ట్రైనీ డాక్టర్ పై జరిగిన అఘాయిత్యం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళా నాయకురాలు సరస్వతి సుమతి, మాట్లాడుతూ దేశంలో మహిళలకు, ఉన్నారులకు రక్షణ కరువైందని దేశ నలుమూలల నిరసన జ్వాలలు పెద్ద ఎత్తున జరుగుతున్నప్పటికీ ఆ రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినంత చలనం లేకుండా నిందితులను ఇంతవరకు పట్టుకోక పోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బాధిత కుటుంబానికి రెండు కోట్ల రూపాయల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 5 ఎకరాలు పొలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి దేశవ్యాప్తంగా మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేకమైన చట్టాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారులు సంఘం నాయకులు వెంకటేష్, బిల్డింగ్ అసోసియేషన్ నాయకులు సాంబశివ, చిరు వ్యాపారాల సంఘం నాయకులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# హెయిర్ సెలూన్ షాప్ నిర్మాణం

### ఉదారత చాటుకున్న దామోదర ఫౌండేషన్



**ధర్మపురి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ కూతురు సాగ్నిక పుట్టినరోజు సందర్భంగా దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చామనపల్లి,కటికనపల్లి గ్రామాలలో సహాయ సహకారాలు అందించారు. చామనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన రామగిరి రాజయ్యకు హెయిర్ కటింగ్ షాపు నిర్మించగా సోమవారం రోజున దామోదర్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ ప్రారంభించారు. కటిక్కినపల్లి గ్రామంలో ఇల్లు పైకప్పు కప్పుకోవడానికి ఓట్ల అంజవ్వకు దామోదర్ ఫౌండేషన్ ఇన్చార్జి వేల్పుల నాగరాజు తాడిపత్రి అందజేశారు.చిన్నారి చిరంజీవి సాంఘికను పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, ఫౌండేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవుల మహేష్, కనకలక్ష్మి, నారాయణ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## లింగేశ్వర స్వామి దేవాలయానికి శంకుస్థాపన



**మొవ్వ, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** మండలంలోని తన సొంత గ్రామమైన కారకంపాడు గ్రామంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీముఖ లింగేశ్వర స్వామి వారి దేవాలయం శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి కొలుసు పార్థసారథి కుటుంబ సమేతంగా విచ్చేసినారు. ఈ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో వైభవంగా నిర్వహించారు. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, పామర్రు నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, కొలుసు సుధాకర్, డొక్కు వెంకట్ కారకంపాడు గ్రామస్తులు, కొలుసు సారథి యూత్ నాయకులు పాల్గొన్నారు.

## హత్యాచార ఘటనను నిరసిస్తూ సిపిఐ ఆందోళన




**అబ్దుల్లాపూర్ మెట్, ఆగస్ట్ 19 (నిఘా న్యూస్):** డాక్టర్ మౌమిత్ర పై దాడిని నిరసిస్తూ సోమవారం సిపిఐ అనుబంధ ప్రజాసంఘాలు యువజన, విద్యార్థి, మహిళా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రావినారాయణ రెడ్డి కాలనీ ఫేస్ -3 భూ పోరాట కేంద్రం అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, బిఓసి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు తగిలి మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా వినోద్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి వట్టి నవనీత, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

### మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య



**తాండూరు, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** ప్రజలకు ఏర్పడే స వం స్య ల నం పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశపు మందిరంలో మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బాల రంగాచారి, మండల అభివృద్ధి కార్యాలయం సూపరింటెండెంట్ విజయలక్ష్మి, జూనియర్ సహాయకులు షేర్ ఖాన్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మహిళలు



**ఉప్పల్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** కులమతాల భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం రాఖీ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు, రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న ఎమ్మెల్యే కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలను గౌరవించి వారికి సముచిత స్థానం కల్పించేందుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.

## అన్నాచెల్లెల ఆత్మీయతకు ప్రతీక రక్షాబంధన్



మేడ్చల్, ఆగస్ట్ 19 (నిఘా న్యూస్): ప్రతి ఆడబిడ్డ ఎక్కడ ఉన్నా రాఖి పండగకి తమ తమ పుట్టింటికి తప్పకుండా చేరుకొని అన్నదమ్ములకు రాఖీలు కట్టి మీకు మేము అండగా తోడుగా ఎప్పుడు ఉంటామని ధైర్యాన్ని, భరోసాని ఇచ్చేదే రక్షబంధన్. చిన్న పెద్ద తేడలేకుండా అందరు కలిసి సాంప్రదాయబద్ధంగా రాఖీ పండుగను నిర్వహించుకుంటారు. అన్నతమ్ములకు, అక్కచెల్లెళ్లు రాఖీలు కడితే, అన్న తమ్ములు వారికి చీరలు, డబ్బులు ఇచ్చి వారి కాళ్లకు నమస్కరించి అక్కచెల్లెళ్ల ఆశీర్వాదములు తీసుకొంటారు. మేడ్చల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ లో చిన్నారులు ఘనంగా రక్షాబంధన్ నిర్వహించారు.

## గిరిజన ఉత్పత్తులకు.. గిట్టుబాటు ధర కల్పించాలి



**విశాఖపట్నం, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** విశాఖపట్నం గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. మొట్టమొదటిసారిగా కార్యాలయానికి విచ్చేసిన మంత్రి సంధ్యారాణికి ఎం డి.కల్పనా కుమారి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు సక్రమంగా గిట్టుబాటు ధర అందించాలన్నారు.

## ఫోటో ప్రదర్శన ప్రారంభం



**విశాఖపట్నం, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రెండు రోజులు ఫోటో ప్రదర్శనను విశాఖ జీవీఎంసీ అదనపు కమిషనర్ శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ మేరకు వైజాగ్ ఫోటో జర్నలిస్టుల ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లోని విశాఖ నియోజకవర్గంలో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది ఈ ప్రదర్శనలు వైజాగ్ ఫోటో జర్నలిస్టులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

## అడ్డ గూడూరు ఏవోగా పాండు రంగాచారి



**అడ్డగూడూరు, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** అడ్డగూ డూర్ మండల వ్యవసాయ అధికారి గా పాండురంగా చారి సోమ వారం బాధ్యతలు స్వీక రించారు. అడ్డగూ దూరులో ఏ ఓ గా పని చేసిన అరుణ కుమారి బదిలీపై ఆత్మకూరు (ఎం) కు వెళ్లడం జరిగింది. వికారాబాద్ జిల్లా డీఎవో కార్యాలయంలో టెక్నికల్ ఆఫీసర్ గా పని చేస్తూ బదిలీపై అడ్డగూడూరు మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఏవో పి.పాండురంగా చారికి ఏ ఈ ఓలు నవనీత, దయాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**లోకేశ్వరం, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** భారతీయ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతిరూపంగా భావించే రక్షాబంధన్ వేడుకను సోమవారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆడపడుచులు పుట్టింటికి చేరుకుని తమ సోదరులకు ప్రేమతో, కలకాలం సంతోషంగా జీవించాలని ఆకాంక్షిస్తూ రాఖీలు కట్టి దీవించారు. దీనికి ప్రతిగా సోదరులు నూతన వస్త్రాలు,బహుమతులను కానుకగా అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులంతా సమీప ఆలయాలకు తరలివెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. పలు గ్రామాల్లో శివాలయం బ్రహ్మేశ్వరం ఆలయం,శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ఆలయం మార్కండేయ మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి. శ్రావణ పౌర్ణిమ సందర్భంగా యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు రాఖీ పండుగను భారతీయ సంప్రదాయానికి నిలువుటద్దంగా భావించి ఘనంగా జరుపుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు, రాఖీలు కట్టి స్వీట్లను పంచి పెట్టారు. మండల కేంద్రంలోని పలు సంఘాల నాయకులు రక్షాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. చిన్నా,పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల నడుమ రాఖీ పౌర్ణమి వేడుకలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి వివిధ రంగుల్లో, ఆకర్షణీయమైన రూపాల్లో కళకళలాడుతూ రాఖీలు దర్శనమిచ్చాయి. నూతన వస్త్రాలను ధరించి, ప్రత్యేక పూజలు చేసి సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై విజయాలను సాధిస్తూ, ఎల్లవేళలా నాకు రక్షగా ఉండాలని సోదరీమణులు ఆకాంక్షించగా, సోదరులు ఆ హామీని నిలబెడ్తామని ఆశీర్వదిస్తూ కానుకలను సమర్పించుకున్నారు. ప్రతి ఇంట్లోనూ రక్షాబంధన్ వేడుకల సందడే కనిపించింది. కుల, మతాలకు అతీతంగా ఆత్మీయులైన ముస్లింలకు సైతం హిందూ సోదరీమణులు రాఖీలు కడుతూ సామరస్యానికి ప్రతీకగా ఈ వేడుకను జరుపుకున్నారు. భారతదేశం



భిన్నత్వంలో ఏకత్వం సాధించిందన్న నానుడికి ఈ వేడుక ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని వక్తలు అభిప్రాయపడ్డారు. మొదటి నుండీ రాఖీపౌర్ణమిని ఈ ప్రాంతంలో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.దీనికి ప్రాధాన్యతనిస్తూ స్వచ్ఛంద సంస్థలు,ఇతరత్రా సంఘాలు సైతం రాఖీ పౌర్ణమి సందర్భంగా,స్కూల్,వెళ్లి పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో రెండు మూడు రోజుల నుండే రక్షాబంధన్ కార్యక్రమాలను కొనసాగిస్తూ విద్యార్థులచే ఒకరికొకరు రక్షాబంధనాలు ధరింపజేసి వారి మధ్య సోదరభావాన్ని పెంపొందించారు. మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు, కలుసుకుని రాఖీలు కట్టారు.

# చట్ట పరిధిలో ఫిర్యాదులను పరిష్కరించాలి

### మీకోసం కార్యక్రమంలో 30 ఫిర్యాదులు

### తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్

**కోరుకొండ, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతో పాటు నిర్దేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని




సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 30 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది. ఈ ప్రజా సమస్యల నమోదు, పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు ఇన్స్పెక్టర్(ఎస్.బి) శ్రీ సూరి అప్పారావు సబ్ ఇన్స్పెక్టర్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





**పాలకుర్తి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని పాలకుర్తిలో సోమవారం ఘనంగా రాఖీ పండుగ వేడుకలను జరుపుకున్నారు, సుదూర ప్రాంతాల నుండి వచ్చి తమ సోదరులకు రాఖీ లు కట్టి జీవితాంతం చల్లగా ఉండాలని హారతులతో దీవించారు తమ సోదరీమణులు. రాఖి పండగ గొప్పతనం రాఖీ,రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి అని పిలిచే ఈ పండుగను కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంద్యాల పూర్ణిమ అని కూడా పిలుస్తారు. అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారు. అన్నకు గాని తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం. రాఖీ అనగా రక్షణ బంధం. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహెూత్తరమైన పండుగ. చెల్లి తన అన్నయ్య మహెూన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ. సాధారణంగా జంధ్యాన్ని ధరించేవారు. ఈ రోజునే పాతది వదిలి కొత్త దానిని ధరిస్తారు. ఉపనయనం అయిన వారు జంధ్యాల పౌర్ణమి రోజు గాయత్రీ పూజచేసి కొత్త య్ఙపవీతాన్ని ధరించి పాతది తీసివేస్తారు.

# చరిత్రకు సజీవ సాక్ష్యాలు ఛాయా చిత్రాలు




## ప్రెస్ క్లబ్ లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**తిరుపతి, అగస్ట్ 19 (నిఘా న్యూస్):** ఏపీయూడబ్ల్యూజే అనుబంధ సంస్థ తిరుపతి ఫోటో జర్నలిస్టు అసోసియేషన్, ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా తిరుపతి ప్రెస్ క్లబ్ నందు సాయంత్రం సంబరాలు చేసుకున్నారు. ఈ వేడుకకు తిరుపతి ఎమ్మెల్యే ఆరణీ శ్రీనివాసులు, కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష ప్రముఖ వ్యాపారవేత్త, డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఎండి ప్రసాద్, తదితరులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. తొలుత కెమెరా సృష్టికర్త లూయిస్ ఢాగూరే తదితరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ చరిత్రకు సాక్ష్యం ఛాయాచిత్ర మన్నారు. పదాలు చెప్పలేని భావం ఓ ఫోటో చెబుతుందని కొనియాడారు. అనంతరం టిపిజేఏ అధ్యక్షులు రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళహస్తి గిరిబాబు, కార్యదర్శి లావణ్య కుమార్ లు మాట్లాడుతూ 18వ శతాబ్దం మొదట్లో కనిపెట్టబడిన ఫోటో కెమెరా చరిత్రకు సాక్ష్యంగా నేటికీ గుర్తుండేలా భావితరాలు చూస్తుండేలా చిరస్థాయిగా నిలిచి ఉన్నాయని కొనియాడారు. మొదటి నుండి కెమెరా ఫిల్మ్ ద్వారా ఫోటోలు తీసిన తరువాత, అవి డెవలప్ అయి ప్రింటు బయట వచ్చేంతవరకు, అందులోని తప్పొప్పులు ఫోటోగ్రాఫర్ కు తెలిసేవి కాదన్నారు. కానీ నేడు వివిధ దశలలో ఉన్నత డిజిటల్ ఫోటోగ్రఫీతో చిన్న పిల్లవాడు సైతం ఫోటో తీసేలా స్పాట్ లో ఆ ఫోటోలు చూసి ఓకే చేసుకునేలా తారా స్థాయిలో ఫోటోగ్రఫీ ఎదిగిందన్నారు. కానీ నేటికీ పత్రికలకు కావలసిన క్వాలిటీ ఒక్క ప్రొఫెషనల్ ఫోటో జర్నలిస్టు వల్లే సాధ్యపడేలా దినపత్రికల్లో తాము తీసిన ఫోటోలు ప్రజాధరణ పొందుతున్నాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఈ ప్రదర్శన శాల మంగళవారం కూడా ఉంటుందని నగర ప్రజలు ఈ ప్రదర్శనశాలకు విచ్చేసి, జర్నలిస్టులు తీసిన ఛాయాచిత్రాలను తిలకించవచ్చునని పిలుపునిచ్చారు. మంగళవారం మరికొంతమంది ప్రజాప్రతినిధులు ఈ ఎగ్జిబిషన్ కు విచ్చేయను న్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ కోశాధికారి శివయ్య తో పాటు సీనియర్ ఫోటో జర్నలిస్టులు పూర్ణచంద్ర, గోపాలకృష్ణ, ఎం.ప్రసాద్ పీటర్, ప్రవీణ్ లతోపాటు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు సంజీవి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సహోదరత్వానికి ప్రతీక రక్షాబంధన్

### మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



**మేడిపల్లి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రక్షా బంధన్ సహెూదరత్వానికి ప్రతీ కగా నిలుస్తోందని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. రాఖీ పండుగ వేడుకలు వారి నివాసంలో జక్క దేవేందర్ రెడ్డి దంపతులు, జక్క రోషిరెడ్డి దంపతులు కుటుంభసభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కో ఆప్షన్ సభ్యులు నజియా జావీద్ ఖాన్ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భమని తెలిపారు. దేశవ్యాప్తంగా కుల, మతాలకు అతీతంగా జరుపుకునే రక్షా బంధన్ పండుగ సహెూదరత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.

## సోమేశ్వర స్వామి గిరి ప్రదక్షణ చేసిన భక్త బృందం




**పాలకుర్తి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం తెల్లవారుజామున శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షణ చేశారు, సోమేశ్వర భక్త బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పడి పాడి పంటలతో సుఖ సంతోషాలతో పాలకుర్తి మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పుస్కూరి శ్రీనివాస్ రావు సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి మాజీ దేవస్థాన చైర్మన్ తాజా మాజీ పాలకుర్తి జడ్పిటిసి మారం శ్రీనివాస్, తాళ్లపల్లి రత్నాకర్, బచ్చు వెంకటేశ్వర్ రావు గజ్జి సంతోష్, బోనగిరి సాగర్, మదంశెట్టి భాస్కర్, బుగ్గారపు నాగరాజు, చిలుకమారి సోమేశ్వర్, సంగి కృష్ణమూర్తి, వేణు రావు, శ్రీనివాస్ సోమేశ్వర భక్త బృందం పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం



**వలిగొండ, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఈ కమిటీ మండల గౌరవ అధ్యక్షులుగా అప్పం అంబరీష, బొమ్మగాని గణేష్ అధ్యక్షులుగా కొంపెల్లి విజయ్ కుమార్ ఉపాధ్యక్షులుగా బల్లేపు కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి తోట రమేష్, కోశాధికారిగా బల్లెపు కృష్ణ, సహాయ కార్యదర్శిగా జంపాల సందీప్, ప్రచార కార్యదర్శిగా చిట్టబోయిన తిరుమలేష్, కార్య కార్యవర్గ సభ్యులు బద్దం అయ్యప్ప, పబ్బతి గాని మహేష్ బద్దం రవి శంకర్ ను ఎన్నుకోవడం జరిగింది.

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు



**జనగామ, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** జిల్లాలోని దివ్యాంగుల విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో ప్రీ-మెట్రిక్ స్కాలర్ షిప్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్ తో పాటు టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ పథకంలో భాగముగా "నేషనల్ స్కాలర్ షిప్" లను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఫ్రెష్ అండ్ రెన్యువల్ కోసం దరఖాస్తులు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు. నేషనల్ స్కాలర్ షిప్ పథకం 2024-25లో భాగముగా ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్, పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ ల కోసం www.depwd.gov.in, ఆన్ లైన్ పోర్టల్: https://schoolarahip gov.in లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పద్మశాలీల రక్షాబంధన్ వేడుకలు



**గోల్నాక, ఆగస్ట్ 19 (నిఘా న్యూస్):** గోల్నాక వీరన్నగుట్ట మహాశివాలయం వద్ద అంబర్ పేట్ నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ పూజను జరిపి అందరు జంధ్యాలను మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, అధ్యక్షుడు వర్కాల కృష్ణ, సంఘం ప్రధాన కార్యదర్శి చిలక శివకుమార్. కోశాధికారి భీమనపల్లి అశోక్, ఉపాధ్యక్షులు కుందెన సత్యనారాయణ, గంగిశెట్టి సత్తయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ తీగల నరేందర్, ప్రతినిధులు పి. మధుసూధన్, గంగిశెట్టి మల్లేష్, డివిజన్ అధ్యక్షులు పి.దామోదర్, కడిగె శ్రీనివాస్, నక్క రమేష్, ఇడెం యాదగిరి, కమల్ రాజు, బింగి మల్లేశం, కోట వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సోమశిల జలాశయాన్ని పట్టించుకోని జగన్ ప్రభుత్వం

## మంత్రులతో కలిసి పరిశీలించిన సీఎం చంద్రబాబు

**నెల్లూరు, ఆగస్ట్ 19 (నిఘా న్యూస్):** జిల్లాలోని సోమశిల జలాశయం వద్ద దెబ్బ తిన్న ఆఫ్రాన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఆఫ్రాన్ పరిస్థితి, మరమ్మతులు చేయాల్సిన తీరును అధికారులు వివరించారు. సోమశిల నుంచి కండలేరు జలాశయానికి నీరు వెళ్లే కాలువను చంద్రబాబు పరిశీలించారు. కాలువ నీటి సామర్థ్యాన్ని పెంచాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి అధికారులకు వివరించారు. అధికారులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైక్ సౌండ్ లేక పోవడంతో అధికారుల తీరులో మార్పు రాలేదని అసహనం వ్యక్తం చేశారు. అధికారులలో నిర్లక్ష్యాన్ని సహించ నన్నారు. ఇక నుంచి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో సోమశిల చాలా కీలకమైనదని, ఐదేళ్ల నుంచి జలాశయాన్ని పట్టించుకోలేదని మండిపడ్డారు. గతంలో నీటి కొరత ఉన్నా రైతుల కోసం 25 టీఎంసీల నీటిని వదిలామని సీఎం చెప్పారు. రాష్ట్రంలోని కృష్ణా, గోదావరి పైన ఉన్న ప్రాజెక్టులు నీటితో నిండాయని శ్రీశైలం నుంచి నీటిని తీసుకు వస్తామన్నారు. సోమశిలలో కొన్ని గేట్లు తుప్పు పట్టాయని? ఆఫ్రాన్ దెబ్బతిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడిరచారు. నీటి ప్రాముఖ్యత తనకు బాగా తెలుసని, గతంలో సంగం, నెల్లూరు బ్యారేజ్‌లు 90 శాతం పూర్తి చేశామన్నారు. అన్నమయ్య డ్యాం కొట్టుకు పోవడంతో ఆ నీరు అంతా సోమశిలపై పడి ఆఫ్రాన్ దెబ్బతిందన్నారు. గతంలో ఏ ఎన్నికల్లో కూడా నెల్లూరు జిల్లాలో ప్రజలు ఇంతటి తీర్పు ఇవ్వలేదన్నారు. టీడీపీ ఏర్పడినప్పటి నుంచి ఎన్నికలు చూశానన్న ఆయన. ఇంతటి తీర్పు ఎప్పుడూ రాలేదన్నారు. గత ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కరువు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నీటిని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటామన్నారు. 692 టీఎంసీల నీటి నిల్వ రాష్ట్రంలో ఉందని 20 ఏళ్ల తర్వాత డ్యామ్‌లు ఆగస్ట్ లోనే నిండాయన్నారు. కృష్ణా బేసిన్‌లో కూడా నీరు సమృద్ధిగా ఉందన్నారు. నీరు ఒక సంపద అని.. దీనికి కాపాడేందుకు ప్రభుత్వంతో పాటూ ప్రజలు కూడా సహకరించాలన్నారు. సోమశిల మరమ్మతులకు రూ.95 కోట్లు ఖర్చు అవుతాయని చెప్పారు. గుండ్లకమ్మ గేట్లు పోతే పట్టించుకోలేదు. కాంట్రాక్టర్ కు డబ్బులు ఇవ్వలేదు. అందుకే పనులు జరగలేదన్నారు. సోమశిల మరమ్మతు పనులను వర్షాలు వచ్చే లోగా పూర్తి చేశామన్నారు. కాంట్రాక్టర్ పనులు చేయకుండా వెళితే పోలీసుల ద్వారా పట్టుకొస్తామన్నారు. అధికారులు కూడా బాధ్యతగా మెలగాలన్నారు. పాత విధానాలు మార్చుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సర్వే రాళ్లకే రూ.700 కోట్లు జగన్ ఖర్చు పెట్టారని ఋషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టారని.. దానిని ఏమి చేయాలో తెలియడం లేదని సీఎం విమర్శలు గుప్పించారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి పెట్టారని చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పోలవరం వెళ్లారని.. ఇప్పుడు సోమశిలకు వచ్చారన్నారు. 'మూడేళ్ళ నుంచి సోమశిలపై మాకు భయంగా ఉందని.. సోమశిల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇక్కడికి వచ్చినపుడు, హై లెవెల్ కెనాల్ గురించి చెప్పామని.. ఇప్పుడు దానిపై దృష్టి పెట్టారని మంత్రి వెల్లడిరచారు. పొంగూరు, పడమటి నాయుడు పల్లి రిజర్వాయర్లకు నీళ్లు ఇవ్వమని అధికారులకు ఆదేశించారని తెలిపారు. సోమశిల గేట్లు ఉంటాయా లేదా అనే అనుమానం మాకు ఉందని.. అందుకే ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారని మంత్రి స్పష్టం చేశారు.



రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేసిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

*-కోరుకొండ, ఆగస్టు 19 (నిఘా న్యూస్):*

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**ముస్తాబాద్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జిల్లెల్ల మల్లేశం ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స చేయించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడం జరిగింది.స్థానిక నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారునికి చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు,ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దిగారి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, జంగరాజు, అంజయ్య, దుర్గయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ కు కృత్తిక(4) రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కృత్తిక తల్లిదండ్రులు కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్, రామాంతాపూర్ కు చెందిన కృత్తిక జనవరిలో వీధి కుక్క దాడిలొ తీవ్రంగా గాయపడింది. ఆ సమయంలో చిన్నారికి కేటీఆర్ వైద్యం చేయించిన విషయం తెలిసిందే.

*-రామంతపూర్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):*

## సీఐకి రాఖీ కట్టిన మహిళా ఎస్ఐలు





**మధిర, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయుల జీవన ఔన్నత్యానికి నిదర్శనం అన్నారు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు.జీవితాంతం ఒకరికొకరం అండ అంటూ సోదరీ సోదరుల మధ్య సహృద భావాన్ని చాటేదే పండుగ రాఖీ అన్నారు. ఈ పండుగ సహోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. సోమవారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మధిర టౌన్ ఎస్ఐ సంధ్య,మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ మధుకి రాఖీ కట్టి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా సీఐ వారిని ఆశీర్వదించారు.

## మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు



**రంగశాయిపేట, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో 42వ డివిజన్ మంత్రి కొండ సురేఖ జన్మదిన సందర్భంగా రంగశాయిపేట గౌచర్ల క్రాస్ దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూ విగ్రహం దగ్గర మాజీ కార్పొరేటర్ బోలుగొడ్డు సారయ్య, మంతెన సునీత ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో బొలుగొడ్డు అనిల్, విలసాగరం శ్రీనివాస్ చిన్న, సయీద్ బషీర్, జింక రమేష్, వనం వెను షెంకేశి అనిల్, పాలకుర్తి సుమన్, సోమ అనిల్, అవునూరి రవి, శిరీష్ ఎండి అస్లాం, బొలిపెల్లి సుధాకర్, నీరజ్ వర్మ ,నేరెళ్ళ అరుణ ,42 వ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. లెనిన్ నగర్ లో కొండ సురేఖ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక లెనిన్ వాసులు పాల్గొన్నారు.



వరంగల్ నగరంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా 42 డివిజన్లో రంగసాయిపేట యాదవ్ నగర్ లో ఉంటున్న జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహ రాములు జిగురు శ్రీనివాస్ ధీరజ్ విశ్వతేజకు తన సోదరి గోపిరెడ్డి సుమ కాలే రమాదేవి జిగురు ఆదిలక్ష్మి కృతాంజలి కవిత అన్న చెల్లెల అనుబంధం గుర్తు చేశారు.

*-రంగశాయిపేట, ఆగస్టు 19 (నిఘా న్యూస్):*

# ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా అన్నదానం




**మధిర, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మధిర ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఆశ్రమంలోని వృద్ధులు,వికలాంగులు అనాధల మధ్య ఇటువంటి కార్యక్రమం చేయడం మాకెంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు.అనంతరం ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోమధిరమండల ఫోటో అండ్ వీడియో ఫోటోగ్రాఫర్ ప్రెసిడెంట్ అంగడాల పార్వతి గోపినాథ్,సెక్రటరీ యడవల్లి శ్రీధర్,గౌరవ అధ్యక్షులు శ్యామారావు జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరావు,రాంబాబు, లక్ష్మణ్, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, జగన్, నవీన్, రత్నాకర్, కిరణ్, నరేంద్ర, మీరా, విజయ్, శ్రీకాంత్, కార్తీక్,జయపాల్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి దుర్గను అన్ని విధాలా ఆదుకుంటాం



### మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి

**తానూర్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రెండు రోజుల క్రితం నిర్మల్ జిల్లా,తానూర్ మండలం లోని బెల్తారోడా గ్రామం లో గంగామణి ఆత్మ హత్య చేసుకుంది ఆమె భర్త కూడ సుమారు ఆరు నెలల క్రితం స్వర్గస్థులయినారు వారికీ ఒకే ఒక పాప దుర్గ అనే చిన్నారి సుమారు 11 సంవత్సరాలు, 6 వ తరగతి చదువుతుంది తల్లి తండ్రి ఇద్దరు మరణించటం వలన దుర్గ అనే అమ్మాయి అనాధగా అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పాపను అన్ని విధాలా ఆదుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. చదువు విషయంలో గాని ఆమె బాగా చదివి ఉద్యోగం దొరికే వరకు ప్రభుత్వం ఆదుకుంటుందని ఇల్లు కూడ కట్టించటం జరుగుతుందని ఆమె కష్టసుఖాలు ప్రభుత్వమే చూస్తుందని ముఖ్యమంత్రి తెలుపటం జరిగింది. శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, వారి కుమారుని పేరు మీద ఉన్న ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయిలు తానూర్ తహసీల్దార్ కు పంపి అన్ని విధాలుగా ఆదుకుంటాను అని వారు కూడ భరోసా ఇచ్చారు. పంచాయతీ రాజ్ శాఖ, మహిళ శిశు సంక్షేమ మంత్రి సీతక్క విషయం తెలుసుకొని వారు వారి తరుపున 50, వేయిల రూపాయిలు పంపటం జరిగింది. బాలికను (దుర్గ) అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పటం జరిగింది. గ్రామస్థులు కూడ అన్ని విధాలా ఆదుకుంటున్నారు. దహన సంస్కారం నుంచి నేటి వరకు కూడ అన్ని విధాలా సహకరించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క విషయం తెలియగానే వెంటనే స్పందించి నందుకు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# రుణమాఫీ కాలేదంటే అరెస్ట్ చేస్తారా

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 19 (నిఘా న్యూస్):** రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా అని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గుచేటని విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసు యాక్ట్ పేరు చెప్పి, జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియ చేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని, అరెస్టులు చేస్తున్నారని వెల్లడిరచారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారని చెప్పారు. ఏం చేయాలో తెలియక చివరకు రోడెక్కి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నదని వెల్లడిరచారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఒకవైపు రైతుబంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని చెప్పారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా అంటూ కన్నీరు పెట్టుకుంటున్నారని వెల్లడిరచారు. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆచరణలో మాత్రం అట్టర్ ఎ÷%-%లాప్ అయ్యారని ఎద్దేవాచేశారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేదన్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారని చెప్పారు. ఇప్పటికైనా కండ్లుతెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు. అదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే అరెస్టు చేసిన రైతన్నలకు అండగా బీఆర్ఎస్ పార్టీ కార్యాచరణ ప్రకటిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## బాసర ఆలయంలో చోరీ: నిందితుడి అరెస్టు



**నిర్మల్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** పోలీసులు అరెస్టు చేశారు వివరాల్లోకి వెళితే గత బుధవారం బాసర ఆలయంలోకి పోలీసుల కళ్ళుగప్పి చొరబడి ఆలయ హుండీని రాయితో పగలగొట్టిన ఘటన కలకలం రేపింది. ఆలయ భద్రతపై భక్తుల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది ఈ నేపథ్యంలో ఎస్పీ జానకి షర్మిల కేసును సీరియస్ గా తీసుకున్నారు. మూడు రోజుల్లో నిందితున్ని పట్టుకుంటామని ప్రకటించిన ఆమె రెండు రోజుల వ్యవధిలోనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలానికి చెందిన కుసిడిగ సాయికుమార్ అనే యువకుడు జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నాడు ఇందులో భాగంగానే గత బుధవారం బాసర ఆలయంలోకి చొరబడి హుండి పగలగొట్టి దాదాపు రూ.14,600 దోచుకున్నాడు దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి పట్టుకునేందుకు గాలిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం బాసర సమీపంలో సాయికుమార్ ను పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి మోటార్ సైకిల్ ఆరు వేల నగదు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కేసును సకాలంలో దర్యాప్తు చేసి నిందితుడిని పట్టుకున్న బాసర పోలీసులను ఎస్పీ అభినందించారు ఈ కార్యక్రమంలో భైంసా అదనపు ఎస్పి అవినాష్ కుమార్, సీఐ మల్లేష్ ఎస్సై గణేష్, సిబ్బంది మోహన్ సింగ్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

**ఉప్పల్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ కు చెందిన యన్నాడి కార్తీక్(31), సృజన (31) వీరిద్దరిది ప్రేమ వివాహం. వీరికి ఇద్దరు సంతానం. కార్తీక్ కు 2020 లో ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. ఆదివారం ఉదయం 7 గంటలకు రాఖీ పండుగ సందర్భంగా సృజన తన పిల్లలను తీసుకుని తల్లి ఇంటికి వెళ్ళింది. సోమవారం ఉదయం 9 గంటలకు కార్తీక్ సహోద్యోగి సృజన కి కాల్ చేసి మీ భర్త కాల్ చేస్తే సమాధానం ఇవ్వడం లేదని ఉదయం రోల్ కాల్ కు హాజరు కాలేదని తెలిపాడు. సృజన ఆమె భర్తకు ఫోన్ చేసినా కూడా స్పందించలేదు. ఆమె వెంటనే తల్లి ఇంటి నుంచి రామంతపూర్ తన ఇంటికి వచ్చేసరికి ఆమె భర్త నేలపై అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. చుట్టుపక్కల వారు వెంటనే 108 అంబులెన్స్ కి ఫోన్ చేశారు. వచ్చిన వైద్య సిబ్బంది ఆమె భర్తను పరీక్షించి గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తన భర్త మరణం పై ఎలాంటి సందేహం లేదని భార్య సృజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చిరంజీవి తెలిపారు.

### బాధితులను పరామర్శించిన జక్కంపూడి



**కోరుకొండ, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రాజా నగరం మండలంలో ఇటీవల కాలంలో మృతి చెందిన, ఆరోగ్య సమస్యల తో బాధ పడుతున్న పలువురిని నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిజీసి సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పరామర్శించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**బాలాపూర్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** సైదాబాద్ సిల్వర్ డ్రాప్ స్కూల్ లో పాతికేళ్ల క్రితం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఘనంగా జరుపుకున్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులకు విద్య నేర్పిన ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుత ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు. తమకు విద్యనందించి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం జే.శ్రీనివాస్ రావు సర్, జే రాకేష్ రావు, కిట్టు, ఉపాధ్యాయులు వసంత, రాధిక, ఈశ్వర్, వెంకటేశ్వర్లు హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మంచి సూచనలు చేశారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు వారివారి అనుభవాలు, జీవితంలో ఎలా స్థిరపడ్డారో పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, బీజేపీ జిల్లా నాయకుడు నవీన్ బండారి, శ్రీను నాయక్, కరుణ, ప్రవీణ్, రమేష్, శివ, మనోజ్, శ్రీనివాస్ రెడ్డి, వంశీ, రాం ప్రసాద్, రూప, రేఖ, కవిత స్వప్న, ఎం అనిత, పి అనిత, కైలాస్ని, సంగీత తదితరులు పాల్గొన్నారు.



## అనాధ బాలిక దుర్గకు ప్రభుత్వం అండ

- బాలిక భవిష్యత్ అవసరాలను తీరుస్తాము
- ముఖ్యమంత్రి రేవంత్ భరోసా
- జిల్లా కలెక్టర్ నేతృత్వంలో పలువురి సాయం

**తానూర్, ఆగష్టు 19 (నిఘా న్యూస్):** బేల్ తరోడ గ్రామానికి చెందిన బాలిక దుర్గ కి అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.తల్లి ఆత్మహత్యతో అనాధగా మారిన దుర్గకు ఇప్పటికే రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి బాలిక చదువుతో పాటు భవిష్యత్ అవసరాలు, సదుపాయాలు కల్పించేలా అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క 50వేలు, మంత్రి కోమటి రెడ్డి వెంకటి రెడ్డి లు బాలికతో మాట్లాడి బాలిక పేరు మీద లక్ష రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేయించార న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలికతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి అన్ని విధాలుగా ధైర్యం చెప్పి, ఓదార్చడం జరిగిందన్నారు. తహసీల్దార్,ఎంపీడీవో, బాలల సంరక్షణ అధికారులు గ్రామంలో బాలి కను కలిసి ధైర్యం చెప్పడంతోపాటు అంగన్వాడి సిబ్బందితో నిత్యా వసర సరుకులను అందించడం జరిగిందని తెలిపారు.జిల్లా యంత్రాం గం తక్షణ సహాయంగా అంత్యక్రియల కోసం పది వేల రూపాయలను అందజేయడం జరిగిందన్నారు. బాలికకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## భుజేందర్‌కు తెలుగు భాష పురస్కార ప్రధానం

**పాలకుర్తి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని బి.ఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా, అమలాపురంలో కలెక్టరేట్ ఎదు రుగా ఉన్న అంబేద్కర్ కమ్యూనిటి భవనంలో అంతర్జాతీయ ఐఎస్ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక వారు ముందస్తుగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా ఏర్పాటు చేసిన 138వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం లో జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కవి, కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ రచించిన అమ్మ ఓ తెలుగు తల్లి మమ్ములను క్షమించమ్మా అను శీర్షికతో కవితాగానం చేసినందులకు గాను భుజేందర్‌ను ఘనంగా సత్కరించి పురస్కారాన్ని అందజేశారు. శ్రీశ్రీ కళావేదిక వ్యవస్తాపక జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు కొల్లి రమావతి, జాతీయ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకే బాలర్జున సత్యన్నా రాయణ, డా. పార్ధసారధి, జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం, జాతీయ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చిట్టే లలిత, అమలాపురం శాసనసభ్యులు ఆనంద్ బాబు. శ్రీశ్రీ కళావేదిక జాతీయ, రాష్ట్ర, కోనసీమ జిల్లా కార్యవర్గ సభ్యులు పలు రాష్ట్రాల నుంచి విచ్చేసిన తెలుగు సాహితివేత్తలు, కవులు, కవయిత్రులు పాల్గొని, పురస్కార గ్రహీతలను అభినందించారు.



### అమ్మా నేను ఉంటానో లేదో...

# అన్నకు తమ్ముడికి రాఖీ కడతా

- ఓ యువకుడి వేధింపులు భరించలేక ఆత్మ హత్యాయత్నం
- రాఖీ కట్టిన గంటలోనే కన్నుమూసిన చెల్లెలు



**మహబూబాబాద్, ఆగస్టు 19(నిఘా న్యూస్):** జిల్లాలోని నర్సింహులపేట మండలంలోని హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనతో వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడలో డిప్లొమా చేస్తున్న ఓ యువతిని ప్రేమ పేరుతో ఓ యువకుడు తనపట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో కలత చెంది అతడిని ఎదుర్కోలేక విషం తాగి ఆత్మ హత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలించారు. కానీ ఆమె పరిస్థితి క్షీణించింది. దాంతో తన అన్నకు తమ్ముడికి రాఖీ కట్టగలనో లేదో అని భావించింది. సోమవారం వరకు బ్రతుకుతాననే ఆశను కోల్పోయింది. అందుకే అమ్మను పిలిచి చెప్పింది.అన్నా,తమ్ముడికి శనివారమే రాఖీ కడతానని తెలిపింది.ఆస్పత్రి బెడ్ మీద ఉండే వారికి రాఖీ కట్టింది. సోదరులకు రాఖీ కట్టిన గంట వ్యవధిలోనే ఆమె కన్నుమూసింది. ఆమె మరణం సోదరులను, తల్లిదండ్రులను కలచివేసింది. అయితే ఈ ఘటనపై తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### మీటర్లు లేని ఇండ్లకు...

# విద్యుత్ సరఫరా నిలిపివేత

- ప్రతినెల 100 ఇండ్లకు బిల్లులు వసూలు
- విద్యుత్ అధికారులు 20 ఇండ్లకే జరిమానాలు విధించడం విశేషం
- మిగతా 80 ఇండ్ల డబ్బులను ఎవరు భోం చేస్తున్నారు..?



**హైదరాబాద్, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడలో 100 డబుల్ ఇండ్లకు విద్యుత్ మీటర్లు లేకుండానే బిల్లులు వసూలు చేసిన వైనంపై విద్యుత్ శాఖ స్పందించింది. సోమవారం పర్వతాపురంలో మీటర్లు లేని ఇండ్లకు విద్యుత్ సరఫరాను నిలిపివేసింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో తదుపరి చర్యలు తీసుకొనున్నట్లు విద్యుత్ అధికారి సత్యనారాయణ రెడ్డి వివరించారు. డబుల్ ఇండ్లకు వాడే మోటార్ పంపుకు విద్యుత్ మీటర్ ఉందని దానికి సకాలంలో బిల్లు చెల్లిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. అయితే 100 ఇండ్లకు మాత్రం విద్యుత్ మీటర్లు లేవని ఆయన ఒప్పుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ 100 ఇండ్ల కుటుంబాలు అక్రమంగా విద్యుత్ సరఫరాను వినియోగించుకుంటున్నారు. అయితే విద్యుత్ అధికారులు ప్రతి నెల 20 ఇండ్లకు మాత్రమే అక్రమ విద్యుత్ వినియోగంపై ఒక్కొక్కరికి సుమారు 850 రూపాయల జరిమానా విధించి నువ్వు వదిలేస్తున్నారు. కానీ డబుల్ ఇండ్ల సంఘం నేతలు మాత్రం ప్రతినెల 100 కుటుంబాల నుండి నెలకు 850 రూపాయలు చొప్పున విద్యుత్ బిల్లులను వసూలు చేయడం పలు విమర్శలకు భావిస్తుంది. మిగిలిన డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళుతున్నాయి అనేది చర్చనీయాంశంగా మారింది. డబుల్ ఇండ్లలో కబ్జాలో ఉన్న మెజారిటీ కుటుంబాలకు ఎటువంటి పత్రాలు లేకపోవడం గమనార్హం. ఈ వ్యవహారంపై ఒరిజినల్ లబ్ధిదారులు తమ పేరును ఉన్న ఇండ్లను తమకు స్వాధీనం చేయాలని ధర్నాలు నిరసనలు ప్రారంభించారు. విద్యుత్ అధికారులు అక్రమ వినియోగం పేరుతో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తే రబ్జాదారులు బయటికి వెళ్తారని ఆ విధంగానైనా తమ ఇండ్లలోకి తాము వెళ్ళ గలుగుతామని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్త పరిచారు. అక్రమ విద్యుత్ వినియోగంపై అధికారుల తదుపరి చర్యలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రుణమాఫీపై త్వరలో బీజేపీ ఆందోళనలు

### కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఆగస్ట్ 19(నిఘా న్యూస్):** రుణమాఫీపై త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసమని రైతు బంధు విషయంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రైతులు రైతుబంధు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ విరీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేస్తే రైతులు రోడ్డు ఎందుకు ఎక్కుతున్నారని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని అవమానించారని చెప్పారు. త్వరలో బీజేపీ ఆధ్వర్యంలో రుణమాఫీపై ఆందోళనలు చేపడతామని రైతులకు అండగా నిలుస్తామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీలోకి వస్తే.. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్‌లోకి వెళ్తారా అని ప్రశ్నించారు.వాళ్లకైనా ఏదో ఒక పార్టీ ఉందని మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏ పార్టీలు లేవని విమర్శలు చేశారు. కేటీఆర్ బతుకు ఎటూ కాకుండా పోతుందని ఎద్దేవా చేశారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ అవసరం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల అవసరం కాంగ్రెస్‌కే ఉందని.. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటుందని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధాంతాలు ఒక్కటేనని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం

### జిల్లా కలెక్టర్ కు నోటీసు అందజేసిన కౌన్సిలర్లు




**అబ్దుల్లాపూర్‌మెట్, ఆగస్ట్ 19(నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ చైర్ పర్సన్ చెవుల స్వప్నపై మెజారిటీ కౌన్సిల్ సభ్యులు అవిశ్వాస తీర్మానం పెడుతూ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు సంతకాలతో కూడిన నోటీసు పత్రాన్ని అందజేశారు.

## పాలకుర్తిలో జంజిరాల పౌర్ణమి వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు 19(నిఘా న్యూస్):** జంజిరాల పౌర్ణమి (నూలుపోగు పౌర్ణమి)ని పురస్కరించుకొని సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల పద్మశాలిలు భక్త మార్కండేయ మహర్షికి సమర్పించే పట్టు వస్త్రాలను పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్ ఇంటి నుండి పద్మశాలిలు బ్యాండ్ మేళాలతో గుడివాడ చౌరస్తాలో గల ఓంకారేశ్వర ఆలయం(పంచగుళ్ల) దేవాలయం వరకు ఊరేగింపుగా చేరుకోవడంతో ఆలయ అర్చకులు గంగు రఘుశర్మ శ్రీ భక్త మార్కండేయ స్వామికి పంచామృతా భిషేకం గణపతి హెూమము యజ్ఞోపవిత ధారణ జరిపారు. అనంతరం పద్మశాలిలు అధికంగా పాల్గొని జంజిరాలను. యజ్ఞోపవితాదారణ చేసి, గాయత్రీ మంత్రం ఉచ్చరించి భక్తి శ్రద్ధలతో ధరించారు. నూలు పోగు ఉద్భవించిన పవిత్రమైన నూలు పౌర్ణమి, రక్షా బంధన్ ను పాలకుర్తి పట్టణ పద్మశాలిలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పోపా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చిదురాలఎల్లయ్య, చిలుకమారి సోమేశ్వర్, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, చిలుకమారి వరప్రసాద్, కాటబత్తిని సోమేశ్వర్, కూరపాటి సుదర్శన్, వైట్ల పుండరీకుడు, భారత వెంకన్న, మేడారపు సోమనారాయణ, గజ్జెలి వెంకన్న లతో పాటు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ సిబ్బంది ఏ.ఓం ప్రకాష్ ఏ.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంగపట్నంలో పిడుగు పడి 47 గొర్రెల మృతి



**కొలిమిగుండ్ల, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** అవుకు మండలంలోని సంఘ పట్నం గ్రామంలోని అటవీ ప్రాంత సమీపంలో గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటేశ్వర్లు, గొర్రెలకు మేత కోసం కొండకు వెళ్లి మేపుకుంటుండగా సోమవారం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రావడంతో అకస్మాత్తుగా పిడుగు గొర్రెల మీద పడటంతో 47 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ.వి. ఉగ్రసేనారెడ్డి, ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గొర్రెలను పరిశీలించి బాధితుడు ఎరికలి వెంకటేశ్వర్లును ఓదార్చి పరామర్శించాడు. మృతిచెందిన గొర్రెల విలువ సుమారు, 6 లక్షల, రూపాయలు విలువ చేస్తుందని బాధితుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు కోరారు. ఇంకా బాధితుని పరామర్శించిన వారిలో కొలిమిగుండ్ల మండల తెలుగు యువత అధ్యక్షుడు హుస్సేన్ రెడ్డి అంకిరెడ్డి పల్లె రవి ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో భార్యాభర్తల మృతి



**కారేపల్లి, ఆగస్టు 19 (నిఘా న్యూస్):** రాఖీ పౌర్ణమి పండుగ వేళ ఆ కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ ఘాతంతో భార్యాభర్తలు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం బస్వా పురంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బస్వా పురానికి చెందిన బాణోత్ సెమినా (36), సోమవారం దండెం పై బట్టలు ఆరవేస్తుండగా, అలాగే నిచ్చేష్టురాలై ఉండి పోయింది. అది గమనించిన భర్త బాణోత్ శ్రీను(40), ఆమెకు హృదయ సంబంధమైన వ్యాధి ఉండడంతో, అందువల్లే అలా ఉండిపోయిందేమో అనుకొని, మంచం పైకి తీసుకు వద్దామని ఆమెను పట్టుకున్నాడు. అయితే వారు కట్టుకున్న దండెం ఇనుప రాడ్డుకు గాలికి వూగి తెగిన వైర్లు అంటుకొని, విద్యుత్తు ప్రవహించడంతో, ఆ విద్యుత్ షాక్ తో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన దంపతులకు ప్రియాంక అనే కూతురు ఉంది. కాగా రాఖీ పౌర్ణమి వేళ భార్యాభర్తల మృతి బస్వాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం ప్రమాదకరం

- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
- గ్రామాలు పట్టణాలలో పారిశుద్ధ సమస్య ఉండరాదు
- డెంగ్యూ వ్యాధుల పట్ల అప్రమత్తతో ఉండాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి, ఆగష్టు 19(నిఘా న్యూస్):** మున్సిపాలిటీలు గ్రామాల వార్డులలో వారానికి రెండు సార్లు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్యశాఖ, డిఆర్‌డిఏ అధికారులతో సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ సమస్యల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలు, పట్టణాలలో పరిశుద్ధ సమస్య పరిష్కారంపై అధికారులను నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు.పట్టణాలలో పారిశుద్ధ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని అధికారులు ఆదేశించారు. మున్సిపల్ అధికారులు పంచాయతీ అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎచ్ వో గ్రూపు మహిళను సమన్వయంతో పారిశుద్ధ సమస్య పరిష్కారం కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వైద్యాధికారులు ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులు డెంగ్యూ కేసులు మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. పారిశు ధ్యం వల్ల కలిగే అనర్థల పై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు .డెంగ్యూ ,చికెన్ గున్యా, టైఫాయిడ్, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల ను సర్వే జరిపి ప్రతిరోజు రిపోర్టులను వాట్సప్ గ్రూపులో పంపించాలని అధికారులను ఆదేశించారు . గ్రామాలు పట్టణలలోని ప్రజలు మునిసిపల్ వాహనాలకు కాకుండా బయట వేసే చెత్త పాయింట్స్ గుర్తించి ప్రజలకు అక్కడ చెత్త వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. మున్సిపల్ పంచాయితీ చేత్త సేకరణ వాహనాలలో మాత్రమే చెత్త వేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.దోమల నివారణకు వారంలో రెండుసార్లు ప్రతి కాలనీలో గ్రామంలో ఫాగింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న వాకింగ్ మిషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు . ఎక్కువగా బయట వేసి చెత్త వల్ల ప్రజలకు అనేక రకాల వ్యాధులు వ్యాపి స్తున్నాయన్నారు. ఆరుబయట చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తే సగం వ్యాధులను రాకుండా ముందుగానే అరికట్టవచ్చు అన్నారు. పరిసరాల పరిశుభ్రత పై తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులతో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో సాంస్కృతిక కార్యక్రమాలు , అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కనీసం 100 ఇండ్లను తిరిగి పరిశీలించి వివరాలను ప్రత్యేక రిజిస్టర్లు నమోదు చేసి ఇంటి నెంబరు తో సహా యజమాని సంతకం తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండాచూడాలన్నారు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని నీటిని క్లోరినేషన్ చేయాలని తాగునీటిని క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కల్లెక్టర్ చంద్రశేఖర్ , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , డి పి ఓ సాయిబాబా, డిఎం అండ్ హెచ్ వో గాయత్రీ దేవి ,పి డి డిఆర్డీవో జ్యోతి , సంబంధిత పంచాయతీ రాజ్ అధికారులు మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com